13 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 220 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## క్రీడభారతి మరియు మాధవ సేవ తరుపున నిర్వహించిన 2కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 12:**

క్రీడభారతి మరియు మాధవ సేవ తరుపున నిర్వహించిన 2కే రన్ నిర్వహించదవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, విభాగ్ సంఘచలక్ ప్రతాప్ రెడ్డి, విభాగ్ కార్యవహ దిగంబర్ జీ ... విద్యార్థులు పాల్గొన్నారు ఆరెస్సెస్ ఇందూర్ విభాగ్ కార్యవాహ రాజులవార్ దిగంబర్, మాధవ సేవా సమితి అధ్యక్షులు నిమ్మల ప్రతాప్ రెడ్డి, క్రీడా భారతి విభాగ్ సంయోజక్ రౌతు శ్రీనివాస్



## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

- ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి
- అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి 12 వెలుతురు:**

వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండింగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్

## దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

- ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత
- 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్




**హైదరాబాద్,జనవరి 12 వెలుతురు:**

దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని

## పిజెఆర్‌కు సిఎం రేవంత్ ఘన నివాళి

- ఖైరతాబాద్ విగ్రహం వద్ద పుష్పాంజలి



## అశాస్త్రీయంగా జిల్లాల విభజన



- వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం
- రిటైడర్డ్ జడ్జినేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి 12 వెలుతురు:**

తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్



## రోల్మామడ టోల్ ప్లాజా వద్ద వాహన దారులకు రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమం

### అవగాహన కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా హాజరైన అదిలాబాద్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పి. రవీందర్ కుమార్ గౌడ్ ....

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 12:**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా సోమవారం రోజున ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ మండలం కేంద్రం లోని రోల్మామడ టోల్ ప్లాజా వద్ద వాహన దారులకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదిలాబాద్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ (ఎంవిఐ ) పి. రవీందర్ కుమార్, ఎంవిఐ జి. ప్రదీప్ కుమార్ గౌడ్ , ఏ ఎం వి ఐ లు ఎమ్. రవీందర్, టి. రంజీత్ కుమార్, అవేందర్ ,టోల్ ప్లాజా మేనేజర్ హోమ్ గార్డులు, టోల్ ప్లాజా సిబ్బంది , ఎన్ హెచ్ ఎ ఐ హైవే పెట్రోలింగ్ సిబ్బంది అవగాహన ప్రోగ్రాంలోపాల్గొన్నారు, ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన సీట్ బెల్టు ధరించిన వాహనదారులకు గులాబీ పూలు అందించారు. వాహనాలకు రిఫ్లెక్టివ్ టేప్ అంటించడం జరిగింది, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, నియంత్రిత వేగంతో, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రయాణిస్తే మన జీవితాలు కూడా సురక్షితంగా ఉంటాయని , డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు అమలు

- పేదల, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు
- అక్రమార్కుల భరతం పడతాం - కబ్జాలపై ఉక్కుపాదం
- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత భవనాల నిర్మాణం
- ఐదేళ్ల పాటు నిర్వహణ కూడా భవన నిర్మాణ దారులదే
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్ వెలుతురు జనవరి 12:**

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలం లో ఎస్. ఎస్. ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సోమవారం నాడు మంత్రిగారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యం, పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో

## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు


- ఎరువుల ఇవ్వలేని వాడు...ఏం ఉద్దరిస్తాడు
- గెలిచిన సర్పంచ్‌లతో కెటీఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు



**మహబూబ్‌నగర్,జనవరి 12 వెలుతురు:**

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం



- ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న
- నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం
- అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు
- అమరావతిని శ్మశానం..ఎడారి అని అన్నారు
- అద్భుత రాజధానిగా నిర్మించి చూపుతాం
- వృధా జలాలు వాడుకుంటే తప్పేంటి
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

## సీఎం రేవంత్ రెడ్డి మాటకారి



- 6 డీఏలు పెండింగ్ లో ఉంటే రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం ఉన్నట్లు అంగీకరించాలి
- కోర్టుకు ఉద్యోగులు వెళితే సర్కార్ కు ఇక్కట్లు తప్పవు
- విధిలేక ఉద్యోగులకు ఒక డీఏ ఇచ్చారే తప్ప ప్రత్యేక ప్రేమ లేదు
- అమ్రుత్ కింద రూ.104 కోట్లు సిరిసిల్ల మున్సిపాలిటీకి ఇస్తే ఏం చేశారు?
- కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో నయాపైసా అయినా ఇచ్చిందా?
- కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ కు ఓటేసి దండుగ
- హైదరాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో ఈసారి కాషాయ జెండాను ఎగరేసి తీరుతాం
- 14,15వ ఆర్థిక సంఘంతోపాటు మౌలిక సదుపాయాల కింద కేంద్రం రూ.30 కోట్లు ఇచ్చింది
- సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి
- కేంద్రం నుండి నిధులు తీసుకొస్తాం...అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం...
- సిరిసిల్ల పట్టణంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్
- సిరిసిల్ల నుండి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన బండి సంజయ్



**సిరిసిల్ల జిల్లా వెలుతురు జనవరి 12:**

“ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధిలేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ ప్రకటించారే తప్ప వారిపట్ల ప్రేమ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. “రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇప్పటికే 5 డీఏలు ఇయ్యలేదు. ఈ నెలతో 6 డీఏలు పెండింగ్ లో ఉన్నట్లు. ఏ రాష్ట్రంలోనైనా ఉద్యోగులకు 6 డీఏలు ఇయ్యకుండా పెండింగ్ లో పెడితే...ఆ రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం ఉన్నట్లు లెక్క. అంటే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని అంగీకరించాల్సి ఉంటది. ఈ అంశంపై ఎవరైనా కోర్టుకు పోతే ప్రభుత్వానికి కష్టం. మొత్తం 6 డీఏలు చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది తెలిసే ఒక డీఏ ఇచ్చి ఆ పరిస్థితి నుండి తప్పించుకున్నారే తప్ప ఆయన ఉద్యోగులకు ఒరగబెట్టిందేమీ లేదు”అని చెప్పారు. ఈరోజు సిరిసిల్ల పట్టణం విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక శాంతినగర్ లో

వెలుతురు

## పిజెఆర్‌కు సిఎం రేవంత్ ఘన నివాళి

**హైదరాబాద్,జనవరి 12 వెలుతురు:**
దివంగత కాంగ్రెస్ నేత, మాజీమంత్రి పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ సర్కిల్ లోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పిజెఆర్ పేదల గుండెల్లో చిరస్తాయిగా నిలిచన నేతగా కొనియాడారు. ఆయన ప్రజల కోసం నిరంతరంగా పాటుపడ్డారని అన్నారు. పేదల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిజెపి తనయ విజయా రెడ్డి,మంత్రి దామోర రాజనర్సింహ, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కూడా పాల్గొని పిజెఆర్‌కు నివాళి అర్పించారు.

## దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. వాహనం పై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పిటిషన్

- సుప్రీంలో పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ
- సుప్రీం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అధికారిక ప్రకటన



**న్యూఢిల్లీ,జనవరి12 వెలుతురు:**
నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

# యూరియా వాడకం తగ్గించండి

- ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది
- రైతులకు మంత్రి తుమ్మల సూచన
- డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి

**ఖమ్మం,జనవరి12 వెలుతురు:**
పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్టాల్లో్ తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు అమలు

సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాలలో సమీకృత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని జూన్ నాటికి ఈ భవనాన్ని ప్రారంభించుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్స్ తోనే ఈ 12 సమీకృత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేగాక సమీకృత భవనాలను నిర్మించే సంస్థలే కనీసం ఐదేళ్లపాటు వాటిని నిర్వహించాలన్న నిబంధన కూడా పొందుపరిచామని తెలిపారు. ఇక్కడ కొత్తగా పెళ్లయి రిజిస్ట్రేషన్ కు వచ్చే జంటలు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు సకల సౌకర్యాలు ఉంటాయని తెలిపారు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా సేవా కేంద్రంగా చూస్తోందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేకూర్చాలనే ఆలోచన కాకుండా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వివిధ సంస్కరణలు తెచ్చామని మంత్రి తెలిపారు. పేదలకు గతంలో ఇచ్చిన భూములతోపాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒక వేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర కోసం భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని, ప్రజలు ఈ జాతరకు రావాలని మంత్రి పొంగులేటి కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జిహెచ్‌ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి రాజీవ్ గాంధీ హనుమంత్, ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్న డిఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి మాటకారి

బీజేపీ జెండాను ఆవిష్కరించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయింది. 6 గ్యారంటీలు అమలయ్యాయా? మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తున్నారా? స్కూటీ ఇచ్చారా? వృద్దులకు నెలకు 4 వేల పెన్షన్ ఇస్తున్నారా? నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇస్తున్నారా? 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కరికైనా ఇల్లు ఇచ్చారా? ఏ ఒక్క హామీ ఇవ్వని కాంగ్రెస్ కు ఓట్లేస్తారా? ఓటుకు రూ.5 వేలు ఇచ్చి ఓట్లు వేయించుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది? ఓట్లేస్తారా? ఆలోచించండి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేశారా? సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 14, 15 ఆర్థిక సంఘం నిధులతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాల కోసం రూ.30 కోట్ల నిధులిచ్చింది. అట్లాగే అమ్రుత్ పథకం కింద రూ.104 కోట్ల నిధులిచ్చింది. మరి ఆ నిధులను ఏం చేశారు? పోనీ కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సిరిసిల్ల మున్సిపాలిటీకి నయాపైసా అయినా ఇచ్చిందా? సమాధానం చెప్పాలి. కేంద్రం ఇంత పెద్ద ఎత్తున నిధులిస్తే.. ఎన్నడైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు మోదీ ప్రభుత్వం పైసలిచ్చిందని చెప్పారా? లేదు... పైగా అడుగుడుగునా బీజేపీ నేతలను ఇబ్బంది పెట్టడం, అక్రమ అరెస్టులు చేయడం తప్ప వారు సాధించిందేమిటి? ఇండ్లు ఇచ్చేది కేంద్రం, పైసలు తెచ్చేది మేమే. ఆ పార్టీలకు ఓట్లేస్తే ప్రయోజనం ఏముంది? ఆలోచించండి. కేంద్రం నిధులిస్తే సక్రమంగా ఖర్చు చేయకుండా అభివృద్ధి చేయకపోవడంవల్ల వర్షం వస్తే సిరిసిల్ల పట్టణం మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది. చివరకు కలెక్టరేట్ కూడా మునిగిపోయిన దుస్థితిని చూసినం. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇచ్చే పైసలకు అమ్ముడుపోయి ఓట్లేస్తే 5 ఏళ్లు నరకం తప్పదు. సిరిసిల్ల మున్సిపాలిటీని మాకు అప్పగిస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తాం. మమ్మల్ని గెలిపించిన సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తాం. రాష్ట్రంలో, మున్సిపాలిటీలో బీజేపీకి అధికారం లేకపోయినా పెద్ద ఎత్తున సైకిళ్లను పంపిణీ చేసినం. ప్రభుత్వ ఆసుపత్రులకు కోట్ల రూపాయల మెడికల్ ఎక్విప్ మెంట్స్ ఇచ్చిన. వివిధ రూపాల్లో నిధులు ఖర్చు చేస్తున్నా. మున్సిపాలిటీ ఎన్నికల్లో పువ్వు గుర్తుకు ఓట్లేసి గెలిపిస్తే... అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా. పువ్వు గుర్తుకు ఓట్లేస్తే 'లక్ష్మీ దేవి' మీ ఇంటికి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి నిధులు తీసుకొస్తా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మాటకారి. ఉద్యోగస్తులకు ఇయాళ ఒక డీఏ ప్రకటించారు. అసలు విషయం ఏమిటంటే... ఇప్పటికే 5 డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. ఈ నెలతో 6 డీఏలు పెండింగ్ లో ఉన్నట్లు. ఇదే జరిగితే... రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం ఉన్నట్లు లెక్క. అంటే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని అంగీకరించాల్సి ఉంటది. ఈ అంశంపై ఎవరైనా కోర్టుకు పోతే ప్రభుత్వానికి కష్టం. మొత్తం 6 డీఏలు చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది తెలిసే ఒక డీఏ ప్రకటించారే తప్ప ఉద్యోగులపై సీఎంకు ప్రత్యేక ప్రేమ లేదు. బ్యాంకు అకౌంట్లు ఉన్న ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా ఉంది. నిజంగా ప్రభుత్వం ప్రమాద బీమా ప్రకటిస్తే బడ్జెట్లో ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పైసలు, దాచుకున్న సొమ్మును కూడా చెల్లించడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులపట్ల ప్రేమ ఒలకపోస్తుందంటే నమ్మేదెలా? బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేదు. కేంద్రంలో ఒక్క ఎంపీ గెలవలేదు. ఆ పార్టీకి ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి క్యాండిడేట్ కూడా దిక్కులేదు. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలు ఉంటారో ఉండరో తెల్వని పరిస్థితి. బిడ్డ ఒక దిక్కు, కొడుకు ఇంకో దిక్కు, అల్లుడు మరో దిక్కు. అసలు ఆ పార్టీ ఉంటదో ఉండదో తెల్వక కేసీఆర్ ఫాంహౌజ్ లో పడుకుని తాగుకుంట పడుకుంటున్నడు. కేసీఆర్ కన్పించేది ఆసుపత్రిలో... లేదంటే ఫాంహౌజ్ లో తప్ప జనంలోకి వచ్చిందే లేదు. ఈసారి హైదరాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో మేయర్ సీట్లు కైవసం చేసుకోవడంతోపాటు సిరిసిల్ల, వేములవాడసహా అనేక మున్సిపాలిటీల్లో ఛైర్మన్ స్థానాలు సాధించబోయేది బీజేపీయే.

## అశాస్త్రీయంగా జిల్లాల విభజన

అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారధులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీవ్గ ÷ల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, ఉ÷ు సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండింగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

**అమరావతి,జనవరి 12 వెలుతురు:**
కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ÷నాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు. రాజధాని అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సిఎం చంద్రబాబు చెప్పారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. అధికారులతో సమీక్షలో సిఎం ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ఎ÷-లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

# అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింన్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింన్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ÷÷-లవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

ఇటీవలి కాలంలో గౌరవనీయ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారిపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య, ఆధారరహిత ఆరోపణలు అత్యంత దురదృష్టకరం. ప్రతి మహిళను సోదరిగా గౌరవిస్తూ, సమాజానికి సేవనే లక్ష్యంగా ముందుకు సాగిన వ్యక్తి ఆయన. దానధర్మాలు, ప్రజాసేవ, మానవతా విలువలతో మూడు దశాబ్దాలుగా ప్రజల మన్నన పొందిన నాయకుడిపై ఇలాంటి నీచమైన ప్రచారాలు చేయడం బాధాకరం. 30 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని అసత్య ఆరోపణలతో మసకబార్చే ప్రయత్నాలు సత్యాన్ని మార్చలేవు. గౌరవనీయ నాయకుడి ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో జరుగుతున్న ఈ దుష్ప్రచారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. రేఖ బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు



- హైదరాబాద్ వెలుతురు జనవరి 12:

## నాణ్యత విషయంలో రాజీపడొద్దు అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్ వెలుతురు జనవరి 12:

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న 22 వస్తువులతో కూడిన కిట్ కు సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం ముఖ్యమంత్రి నివాసంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల విద్యార్థులకు అందించే వస్తువులకు సంబంధించి సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ పై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు కిట్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల విషయంలో ఖర్చుకు వెనకాడొద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని తెలిపారు. యూనిఫామ్ తో పాటు 21 వస్తువులతో కూడిన కిట్ ను విద్యార్థులకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. స్కూల్ బెల్ట్, టై, షూస్, స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర వస్తువులను అందించేందుకు అవసరమైన ప్రొక్యూర్మెంట్ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సిఎం సెక్రటరీ వేముల శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభాత భేరిమోగిద్దాం, సామాజిక రుగ్మతలను తరిమేద్దాం




ఈరోజు ఈ నోట విన్న అన్యాయాల గురించి, అక్రమాల గురించి, హైటెక్ మోసాల గురించి, మత్తుకు చిత్తవుతున్న యువతి యువకుల గురించో, బెట్టింగ్ పందాలలో సర్వం పోగొట్టుకున్న ఆస్తుల గురించో , విశృంఖల ప్రవర్తన గురించో మాటలు అందరం మాట్లాడుకుంటున్నాం. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట చర్చ జరుగుతూనే ఉంది. రోజు దినపత్రికలలో, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో పై విషయాలకు సంబంధించిన వార్తలు పతాక శీర్షికలు అవుతూనే ఉన్నాయి. సమాజంలో వచ్చిన ఈ చెడు మార్పుపై యుద్ధం ప్రకటించకపోతే నష్టం జరిగేది వర్తమానానికే కాదు భవిష్యత్ భారతం నిరసించిపోతుంది. మన విజన్ లు అన్నీ బ్లర్ అవుతాయి. పట్టు తప్పుతున్న యువతను తట్టి లేపడమే ప్రభాతభేరి ఉద్దేశం.




కల్చర్ (సాంస్కృతి) అంటే ఆట,పాట నే కాదు, జీవన సంస్కృతి కూడ ఒక భాగమే. అని బలంగా నమ్ముతూ ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సామాజిక రుగ్మతలపై సమర శంఖారావం పూరించాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్, మత్తు మహమ్మారిపై ఉక్కు పాదం మోపాలని దానిని పూర్తిగా అరికట్టాలని ప్రత్యేకంగా లిఈగల్ టీంలిను ఏర్పాటు చేసింది. డ్రక్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ వుండే విధంగా చర్యలు చేపట్టింది.

ఇది ఒకవైపు అయితే మరోవైపు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆలోచనతో భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సమాజంలో ఎదుర్కొంటున్న సామాజిక రుగ్మతలను తరిమేసేందుకు దేశంలో ఎక్కడ లేనివిధంగా ప్రభాతభేరి సామాజిక చైతన్య కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరు స్వాగతించాలి, అందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకుపోవాలని సంబంధింత శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సలహా సంఘం ఏర్పాటు చేశారు.

మానవత సిద్ధాంతానికి, ఊహకు, భావనకు, చివరకు కల్పనకు అందని గుణం ఏదో మానవునిలో ఉన్నదని చెబుతుంది. మానవ పురోగమనానికి దాని పోషణ అవసరం అని ఉద్ఘాటిస్తుంది. ఈ నెపంతో ఆ గుణాన్ని ఆచరణలోకి తీసుకోక పోయిన మానవ సృష్టి పతనమై రాక్షస రూపం ధరిస్తుందని హెచ్చరిస్తుంది. మానవునిలోని ఈ మానవతను చెదరకుండా, మలిన పడకుండా కాపాడవలసిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రస్తుతం సభ్య సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలపై యావత్ సమాజం చైతన్యం కావాలి. అడ్డుకట్ట వెయ్యాలి. అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర కీలకంగా ఉండాలి. యువతి, యువకులు మేల్కొనాలి మంచి సమాజం వైపు పయణించాలి.

ఒకవైపు అత్యాచారాలు, ఆత్మహత్యలు, పరువు హత్యలు, ఆస్తి హత్యలు, అక్రమ సంబంధాలు ఇలా అనేక రకాల సంఘటనలతో సమాజంలో రోజురోజుకు దుష్పరిణామాలకు దారితీస్తున్నాయి. ఇది ఇలా ఉంటే మరోవైపు బావ ప్రకటన స్వేచ్ఛతో సామాజిక మాధ్యమాలు (సెల్ ఫోన్ ) విశృంఖలంగా మారింది. డ్రగ్స్ ,ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ తో పాటు క్లబ్బులు, పబ్బులు ,చిన్న చిన్న సంఘటనలకు మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు బాధాకరం.

ప్రభుత్వాలు షీ టీమ్స్, భరోసా కేంద్రాల తోపాటు సమాజంలోని అనేక విషయాలపై చైతన్యం చేయడానికి చర్యలు చేపడుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్న ఆరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వంతో ప్రజలందరూ భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలపై గల్లి గల్లి లో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు రుగ్మతల నివారణకు చర్చ జరగాలి, ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిచాలి. ముఖ్యంగా ప్రతి ఇంట్లో తల్లిదండ్రులతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక(రైతు) మహిళ, యువతి,యువక సంఘాలతో పాటు ప్రజాసంఘాలను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయడంతో పాటు పోలీసులు, డాక్టర్లు, న్యాయవాదులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ విషయంపై పనిచేయాలి. మరీ ముఖ్యంగా కవులు, కళాకారులు, సెలబ్రిటీలు తమ కళాలకు, గలాలకు పదును పెట్టాలి.

సమాజంలో మానవీయ విలువలు కోల్పోయి మనుషులు దుర్మార్గులుగా తయారై తాము చేస్తున్న పనులను మరిచిపోయి ఆరాచక సంఘటనలకు కారణం అవుతున్నారు. 8, 9, ఏండ్ల వయసు నుండి వివాహితుల వరకు అత్యాచార ఘటనలకు బలవుతుండడం బాధాకరం. దేశ రాజధాని ఢిల్లీ లో జరిగిన నిర్భయ సంఘటన తోపాటు దిశా ఇటీవల జరిగిన ఊర్కోండ సంఘటనలు మనుషులను కాలచి వేస్తున్నాయి.

ఇవే కాకుండా కోల్ కత్త లో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన, 1973లో జరిగిన డాక్టర్ అరుణా షాన్ బాగ్ ఘటన దేశంలో సంచలనం రేపింది. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సభ్యసమాజం చైతన్యం కావలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా ప్రభుత్వం చెపట్టిన ప్రభాతభేరి కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి.



**రచయిత - ముచ్చర్ల దినకర్**
**సాంస్కృతిక సలహా సంఘం సభ్యులు**
**9440704535**

# ఒక్క డీఏతో చేతులు దులుపుకుంటే ఎట్ల?

- ఎంప్లాయ్ ఫ్రెండ్లీ అంటే ఇదేనా.. సీఎం మాటలతో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నిరాశే మిగిలింది
- పీఆర్సీ రిపోర్ట్ బయటపెట్టి, గత సర్కార్ కంటే ఎక్కువ ఫిట్మెంట్ ఇవ్వాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

హైదరాబాద్ వెలుతురు జనవరి 12:

రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను క్లియర్ చేస్తారని ఆశగా ఎదురుచూస్తుంటే.. ప్రభుత్వం కేవలం ఒక్క డీఏను మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకున్నదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు. సర్కారు తీరుతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర నిరాశలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన డీఏల ఊసే ఎత్తకపోవడం, ముఖ్యంగా పీఆర్సీ మంజూరుపై సీఎం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం దురదృష్టకరమని చెప్పారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీని మంజూరు చేయాలని, పెండింగ్ డీఏలన్నింటినీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన డీఏ వాస్తవానికి గత నెలలోనే ఇవ్వాల్సి ఉందని, అంతకుముందు గత ఏడాది జూలైలోనే ఇస్తామని చెప్పారని ఎమ్మెల్సీ గుర్తుచేశారు. ఇప్పుడు ఒక డీఏ ఇచ్చినా, రేపో మాపో కేంద్రం కొత్త డీఏ ప్రకటిస్తుందని, దీంతో పెండింగ్ డీఏల సంఖ్య మళ్లీ ఐదుకు చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా



బకాయిలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.

### బిల్లులు చెల్లించాల్సిందే..

ఉద్యోగులకు రూ. కోటి ప్రమాద బీమా ఇస్తామనడం మంచిదే అయినా.. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్ బిల్లులను వెంటనే చెల్లించాలని మల్క కొమరయ్య కోరారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈహెచ్ఎస్ (ఈహెచ్?ఎస్) విధివిధానాలపై సీఎం మౌనం వీడాలన్నారు. పీఆర్సీ కమిటీ నివేదికను వెంటనే బహిర్గతం చేసి, గత ప్రభుత్వం కంటే మెరుగైన ఫిట్మెంట్‌తో రెండో వేతన సవరణను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమది ప్రజా ప్రభుత్వం, ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అన్ని సౌకర్యాలు కల్పించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి " సెలబ్రేట్ ది స్కై" ఆహ్వానాన్ని అందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు. ఈ నెల 13 నుంచి 18 వరకు "సెలబ్రేట్ ది స్కై" కార్యక్రమం. సంక్రాంతి పండుగ సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పతంగులు, హాట్ బెలూన్స్, డ్రోన్స్ ప్రదర్శనతో " సెలబ్రేట్ ది స్కై" కార్యక్రమం.**

హైదరాబాద్ వెలుతురు జనవరి 12:






## సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

- పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,జనవరి 12 వెలుతురు:

సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ వెలువరించిన సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం అనే పుస్తకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ఆవిష్కరించారు. మేడారంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, మేడారం వడ్డే పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ములుగు డిపిఆర్ఓ రఫీ తదితరులు ఈ ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. మేడారం జాతర ను కళ్ళ ముందుంచేలా విస్తృత సమాచారంతో కూడిన ఈ సమ్మక్క గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకం వెలువరించడం పట్ల రచయితను మంత్రి సీతక్క అభినందిం చారు. మేడారం జాతరలో గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాలనుండి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సాంప్రదాయాలు, మీడియా కవరేజి, జాతరలో ఎదురయ్యే ఇబ్బందులు... ఇలా భిన్న అంశాలపై ఈ సమ్మక్క పుస్తకం ముద్రించడం జరిగింది.



# సంపాదకీయం.. జల రాజకీయాలను తిప్పికొట్టాలి !

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్ల కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర



మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచరిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా  మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

## తెలంగాణలో 56% బీసీలు, 78 సం. ఐనా "బీసీ సీఎం" ఎందుకు కాలేదు..!

# ఇప్పుడైనా కాంగ్రెస్ ఇస్తుందా ..?



**మన్నారం నాగరాజు.**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

**తెలంగాణ రాజకీయాల్లో అధికారం మారినా, స్వరాలు మారినా, నినాదాలు మారినా ఒక వాస్తవం మాత్రం ఎప్పటికీ మారడం లేదు. అదే - బీసీల స్థితి. ఎన్నికల ముందు బీసీల గురించి మాట్లాడని రాజకీయ పార్టీ ఉండదు. సభలలో బీసీల పేర్లు వినిపించని రోజు ఉండదు. మేనిఫెస్టోల్లో బీసీలకు హామీలు లేకుండా ఏ పార్టీ ప్రచారానికి వెళ్లదు. కానీ ఎన్నికలు పూర్తయిన తర్వాత, అధికార కుర్చీలు అమర్చుకున్న తర్వాత, ఆ బీసీలు మళ్లీ కనిపించని స్థితికి వెళ్లిపోతారు. ఇదే తెలంగాణ రాజకీయాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న కుట్ర పూరిత  రాజకీయ నాటకం.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు చెప్పిన మాట - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు. ఈ ఒక్క హామీ తెలంగాణలోని బీసీ సమాజంలో ఆశలు రేకెత్తించింది. ఎందుకంటే తెలంగాణలో బీసీల సంఖ్య సుమారు 56 శాతం. సంఖ్యలో మెజారిటీగా ఉన్న ఈ వర్గానికి రాజకీయ అధికారంలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం ఒక దీర్ఘకాల అన్యాయం. ఆ అన్యాయానికి కనీసం ఒక పరిష్కారం దొరుకుతుందేమో అన్న ఆశతోనే చాలా మంది బీసీలు కాంగ్రెస్ వైపు చూశారు. ఓటు వేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి చూస్తే - ఆ హామీ ఇప్పటివరకు కాగితాలకే పరిమితం అయింది.ఇక్కడ ఒక సూటి ప్రశ్న తలెత్తుతుంది.**

ఎన్నికల ముందు తెలిసిన చట్టపరమైన అడ్డంకులు, కేంద్ర ప్రభుత్వ అనుమతుల సమస్యలు, న్యాయస్థానాల పరిమితులు - ఇవన్నీ అధికారంలోకి వచ్చిన తర్వాతే గుర్తుకు వచ్చాయా? లేక అప్పుడే తెలిసి కూడా బీసీలను ఆకర్షించడానికి మాత్రమే ఆ హామీ ఇచ్చారా? ఈ ప్రశ్నకు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. సమాధానం లేకపోవడమే అనుమానాలను బలపరుస్తోంది.అయితే సమస్య రిజర్వేషన్లకే పరిమితమా? అసలు కాదు. ఇది ఒక పెద్ద రాజకీయ సంస్కృతికి సంబంధించిన విషయం. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బీసీ ముఖ్యమంత్రి ఎందుకు లేడు? 56 శాతం జనాభా ఉన్న వర్గం నుంచి ఒక్కసారి కూడా సీఎం కుర్చీ దగ్గరికి రావడం ఎందుకు సాధ్యం కాలేదు? ఇది కేవలం యాదృచ్ఛికమా, లేక పద్ధతిగా అమలవుతున్న రాజకీయ విస్మరణా? తెలంగాణ రాజకీయాలు ఇప్పటికీ ఒక ఎలైట్ వర్గం ఆధిపత్యంలోనే నడుస్తున్నాయి. అధికారం అనేది కొన్ని కుటుంబాలు, కొన్ని సామాజిక వర్గాల సహజ హక్కు అన్నట్టు వ్యవహారం సాగుతోంది. బీసీలు ఓటర్లుగా అవసరం. కార్యకర్తలుగా అవసరం. ప్రచారానికి అవసరం. కానీ నాయకత్వ స్థానాలకు వచ్చేసరికి మాత్రం వారి అర్హతలు ప్రశ్నార్థకమవుతాయి. ఈ ద్వంద్వ వైఖరి రాజకీయంగా చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్య మూలసూత్రాలనే ప్రశ్నిస్తుంది.బీసీలకు మంత్రిపదవులు ఇస్తారు. కానీ కీలక శాఖలు ఇవ్వరు. బోర్డులు, కార్పొరేషన్లు ఇస్తారు. కానీ నిర్ణయాధికారం ఉండదు. సభలలో మాట్లాడే అవకాశం ఇస్తారు. కానీ పాలసీ రూపకల్పనలో భాగస్వామ్యం ఉండదు. ఇది గౌరవమా? లేక ఒక రకమైన రాజకీయ వినియోగమా? సమాధానం స్పష్టంగా రెండోది.

కాంగ్రెస్ పార్టీ తనను తాను సామాజిక న్యాయానికి ప్రతీకగా చూపించుకుంటుంది. చరిత్రలో మండల్ కమిషన్ అమలు చేసిన పార్టీగా గొప్పగా చెప్పుకుంటుంది. కానీ తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల విషయంలో అదే ధైర్యాన్ని చూపించగలుగుతుందా? కనీసం ఒక బీసీ ముఖ్యమంత్రిని చేయాలనే ఆలోచన కూడా ఎందుకు వినిపించడం లేదు? ఈ మౌనం చాలా అర్థవంతమైనది. ఇది ఆలోచన లేకపోవడానికే సూచిక.బీసీ సీఎం అంటే ఎందుకు రాజకీయ పార్టీలకు భయం? ఎందుకంటే బీసీ సీఎం వస్తే అధికార నిర్మాణం మారుతుంది. ఇప్పటివరకు కొనసాగుతున్న సామాజిక సమీకరణలు తలక్రిందులు అవుతాయి. నిర్ణయాల కేంద్రం మారుతుంది. అదే అసలు భయం. అందుకే బీసీలను ఎప్పుడూ మధ్యస్థ స్థాయిలోనే నిలబెట్టాలని రాజకీయ పార్టీలు చూస్తాయి.ఇక్కడ బీసీ సమాజం కూడా తన బాధ్యతను మర్చిపోవద్దు. ఎప్పటివరకు మాటలకు ఓట్లు వేస్తాం? ఎప్పటివరకు హామీలకే నమ్ముతాం? బీసీల్లో ఐక్యత లేకపోవడం, ఉపకులాల మధ్య విభజన, నాయకత్వంపై అనుమానం - ఇవన్నీ రాజకీయ పార్టీలకు ఆయుధాలుగా మారాయి. బీసీలు ఒకటైతే అధికారం దక్కుతుందనే భయం పార్టీల్లో ఉంది. అందుకే వాళ్లను ఎప్పుడూ విడదీస్తూనే ఉంటారు.ఇక ముందు బీసీల రాజకీయ దిశ మారాలి. సంక్షేమ పథకాలు సరిపోవు. రిజర్వేషన్ హామీలు మాత్రమే సరిపోవు. అధికారంలో నిజమైన భాగస్వామ్యం కావాలి. సీఎం కుర్చీ దగ్గర బీసీ పేరు వినిపించాలి. అది జరిగిన రోజే తెలంగాణలో నిజమైన సామాజిక న్యాయం మొదలవుతుంది.42 శాతం రిజర్వేషన్లు మాటలకే పరిమితమైతే, అది మరో రాజకీయ మోసం. బీసీ ముఖ్యమంత్రి చేయలేని పార్టీ - బీసీల విశ్వాసానికి అర్హత కోల్పోయినట్టే. ఇకపై బీసీలు అడగాల్సిన ప్రశ్న స్పష్టం - మాకు పథకాలు కాదు, అధికారమే కావాలి. మాకు మాటలు కాదు, ముఖ్యమంత్రి కావాలి. ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ మీద ఉంది. కానీ ఈ ప్రశ్నను నిరంతరం వినిపించాల్సిన బాధ్యత బీసీల మీద కూడా ఉంది.కాంగ్రెస్ పార్టీపై ఇక్కడ మరింత స్పష్టమైన, నేరుగా వేసే ప్రశ్న అవసరం. అధికారంలో ఉన్న పార్టీగా కాంగ్రెస్‌కు ఇప్పుడు తప్పించుకునే అవకాశం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలకు అధికారంలో ఉన్నప్పుడు బాధ్యత తప్పదు. 42 శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేయడంలో నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ప్రభుత్వం వెంటనే శాసనసభలో స్పష్టమైన తీర్మానం తీసుకురావాలి. కేంద్రంతో చర్చలు జరిపామని చెప్పడం సరిపోదు. కోర్టుల భయాన్ని చూపడం సరిపోదు. రాజకీయ సంకల్పం ఉంటే మార్గాలు తానే దొరుకుతాయి. కానీ ఇక్కడ కనిపిస్తున్నది సంకల్పం కాదు, ఆలస్యం చేసే వ్యూహం.ముఖ్యమంత్రి పదవి విషయానికి వస్తే కాంగ్రెస్ వైఖరి మరింత ఆందోళనకరం. తెలంగాణలో బీసీలకు రాజకీయంగా ఏ మాత్రం విలువ ఇస్తున్నారో చెప్పే అసలైన సూచిక ఇదే. కనీసం ఒక బీసీ నాయకుడిని సీఎం స్థాయికి ఎదగనివ్వాలనే ఆలోచన కూడా పార్టీ వర్గాల్లో వినిపించకపోవడం వెనుక ఒక లోతైన రాజకీయ అహంకారం దాగి ఉంది. బీసీలు పాలించలేరన్న భావన బహిరంగంగా చెప్పకపోయినా, ఆచరణలో




మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే కాంగ్రెస్‌కు అంటుకున్న అతి పెద్ద మచ్చ.బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం అంటే కేవలం ఒక వ్యక్తికి కుర్చీ ఇవ్వడం కాదు. అది ఒక సామాజిక వర్గానికి గౌరవం ఇవ్వడం. ఒక చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడం. తెలంగాణ ఏర్పాటులో, ఉద్యమంలో, రాజకీయ మార్పుల్లో కీలక పాత్ర పోషించిన బీసీలకు ఇది కనీస న్యాయం. కానీ ఈ కనీస న్యాయం చేయడానికి కూడా కాంగ్రెస్ వెనకడుగు వేస్తే, ఇక బీసీలు ఈ పార్టీపై ఎందుకు నమ్మకం పెట్టుకోవాలి?

ఇక్కడితో బాధ్యత ముగియదు. బీసీ సమాజం కూడా ఇకపై మౌనంగా ఉండకూడదు. ఓటు వేసి చేతులు దులుపుకోవడం రాజకీయ చైతన్యం కాదు. హామీలు విని మురిసిపోవడం రాజకీయ అవగాహన కాదు. ఇప్పుడు అవసరమైనది ఒక స్పష్టమైన రాజకీయ డిమాండ్. బీసీ సీఎం కావాలి. ఈ డిమాండ్‌ను ఉద్యమంగా మార్చాల్సిన సమయం వచ్చింది. వేదికలు కావాలి. చర్చలు కావాలి. ప్రశ్నలు కావాలి. అవసరమైతే ఒత్తిడి కావాలి.

బీసీల్లో ఉన్న విభజనలను పక్కన పెట్టకుండా ఈ డిమాండ్ సాధ్యం కాదు. ఉపకులాల మధ్య పోటీని రాజకీయ పార్టీలు తమ లాభానికి ఎలా వాడుకుంటున్నాయో బీసీలు అర్థం చేసుకోవాలి. మనం విడిపోయి ఉన్నంత కాలం అధికారం మనకు దూరంగానే ఉంటుంది. ఐక్యతే అసలైన శక్తి. ఆ శక్తిని రాజకీయంగా వినియోగించుకున్న రోజే బీసీలకు నిజమైన గౌరవం దక్కుతుంది. ఇక కాంగ్రెస్ పార్టీకి ఇది చివరి అవకాశం కావచ్చు. 42 శాతం రిజర్వేషన్ల హామీ అమలు చేయకపోతే, బీసీ ముఖ్యమంత్రి అంశాన్ని కనీసం చర్చకు కూడా తేనీయక పోతే , ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వాల మాదిరిగానే బీసీలను మోసం చేసిన జాబితాలో చేరిపోతుంది. అప్పుడు చరిత్ర క్షమించదు. ప్రజలు కూడా మరిచిపోరు.

మాటలతో కాదు, అధికారంతోనే సామాజిక న్యాయం సాధ్యం. బీసీలకు ఇకపై కావలసింది కరుణ కాదు, సమానత్వం. దయ కాదు, హక్కు. సంక్షేమం కాదు, అధికారం. ఈ సత్యాన్ని రాజకీయ పార్టీలు ఎంత త్వరగా అర్థం చేసుకుంటే అంత మంచిది. లేకపోతే బీసీల ప్రశ్న మరింత ఘాటుగా, మరింత గట్టిగా వినిపిస్తుంది.ఇకపై తెలంగాణ రాజకీయాల్లో ఒకే నినాదం వినిపించాలి - బీసీలు ఓటుబ్యాంక్ కాదు. బీసీలు పాలకులు. బీసీలు పాలించాల్సిన వర్గం. ఈ నినాదం నిజమయ్యే వరకు ప్రశ్న ఆగదు. ఉద్యమం ఆగదు. చర్చ ఆగదు.ఇక్కడితో ఈ చర్చ ముగిసిపోదు. ఎందుకంటే ఇది ఒక్క ప్రభుత్వానికి సంబంధించిన ప్రశ్న కాదు, ఒక్క పార్టీకి సంబంధించిన విమర్శ కాదు. ఇది తెలంగాణ రాజకీయ సంస్కృతికి పట్టిన మచ్చ. ఈ మచ్చను తొలగించకుండా కొత్త తెలంగాణ, సామాజిక న్యాయమైన తెలంగాణ అన్న మాటలకు అర్థం ఉండదు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో బీసీల పాత్ర ఎవ్వరూ తిరస్కరించలేరు. ఉద్యమానికి వీధుల్లో నినాదాలు ఇచ్చింది బీసీలే. ఉద్యమానికి బలమైన సామాజిక పునాది వేసింది బీసీలే. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికార ఫలాల్లో మాత్రం బీసీలు అంచున నిలబెట్టబడ్డారు.తెలంగాణ ఉద్యమంసమయంలో'నీళ్లు - నిధులు - నియామకాలు' అనే నినాదం ఎంత ప్రాచుర్యం పొందిందో, అదే స్థాయిలో 'సామాజిక న్యాయం' అనే మాట కూడా వినిపించింది. కానీ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ సామాజిక న్యాయం ఎవరి వరకు పరిమితమైంది? అధికారంలో ఉన్నవారిని గమనిస్తే, సామాజిక న్యాయం అన్నది కూడా ఒక వర్గానికి మాత్రమే దక్కిందన్న భావన బలపడుతోంది. ఈ పరిస్థితి మారాలంటే రాజకీయ పార్టీలు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. బీసీలను లబ్ధిదారులుగా కాకుండా పాలకులుగా చూడాలి.కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ఒక చారిత్రక అవకాశం ఉంది. గత ప్రభుత్వాలు చేయలేనిదాన్ని చేయగలిగే అవకాశం. బీసీలకు నిజమైన అధికార భాగస్వామ్యం కల్పించి, తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక మలుపు తిప్పే అవకాశం. కానీ ఆ అవకాశాన్ని వదులుకుంటే, కాంగ్రెస్ కూడా మిగతా పార్టీల సరసన నిలబడుతుంది. బీసీలను వాడుకుని, చివరికి నిరాశపరిచిన పార్టీల జాబితాలో చేరిపోతుంది. అప్పుడు కాంగ్రెస్ చెప్పుకునే సామాజిక న్యాయం అనే మాట ఖాళీ నినాదంగా మిగిలిపోతుంది. బీసీ ముఖ్యమంత్రి అంశం ఒక వ్యక్తి చుట్టూ తిరిగే చర్చ కాదు. ఇది ఒక ప్రతీకాత్మక రాజకీయ డిమాండ్. ఒక వర్గానికి చెందిన వ్యక్తి సీఎం అవడం అంటే ఆ వర్గంసమస్యలుఒక్కసారిగాపరిష్కారమైపోతాయన్న హామీ కాదు. కానీ ఆ వర్గం గొంతు అధికారంలోకి వస్తుందన్న నమ్మకం. ఇప్పటివరకు ఆ నమ్మకం బీసీలకు దక్కలేదు. అదే అసలు విషాదం.

ఈ విషాదాన్ని రాజకీయ పార్టీలు అర్థం చేసుకోకపోతే, రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణలు తప్పవు. బీసీల్లో రాజకీయ చైతన్యం పెరుగుతోంది. ప్రశ్నించే స్వరం బలపడుతోంది. ఇకపై బీసీలు కేవలం ఎవరు ఎక్కువ పథకాలు ఇస్తారో చూసి ఓటు వేసే స్థితిలో ఉండరు. ఎవరు గౌరవం ఇస్తారు, ఎవరు అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తారు అన్నదే ప్రమాణంగా మారుతుంది.ఈ మార్పును కాంగ్రెస్ ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలి. బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలి. ముఖ్యమంత్రి స్థానం సహా కీలక నిర్ణయాల్లో బీసీలకు స్థానం కల్పించాలి. ఇవన్నీ చేస్తేనే కాంగ్రెస్ చెప్పుకునే సామాజిక న్యాయం మాటలకు బలం వస్తుంది. లేకపోతే చరిత్ర మరోసారి అదే తీర్పు ఇస్తుంది. బీసీలను ఓటుబ్యాంక్‌గా చూసిన పార్టీలకు రాజకీయంగా శిక్ష తప్పదని చరిత్ర పదే పదే నిరూపించింది. తెలంగాణ కూడా దీనికి మినహాయింపు కాదు. బీసీల సహనానికి ఒక హద్దు ఉంది. ఆ హద్దు దగ్గరికి తెలంగాణ రాజకీయాలు చేరుకుంటున్నాయి. ఇంకా ఆలస్యం చేస్తే ప్రశ్నలు మరింత ఘాటుగా మారతాయి. డిమాండ్లు మరింత బలంగా వినిపిస్తాయి. రాజకీయాలు మరింత కఠినంగా మారతాయి.చివరగా ఒక్క మాట. తెలంగాణలో నిజమైన సామాజిక ప్రజాస్వామ్యం కావాలంటే, సంఖ్యలో మెజారిటీగా ఉన్న బీసీలకు అధికారంలో మెజారిటీ పాత్ర కల్పించాల్సిందే. ఇది దయ కాదు. ఇది రాజకీయం ఇచ్చే హక్కు. ఈ హక్కు దక్కే వరకు బీసీల పోరాటం ఆగదు. ఇదే తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే అసలైన రాజకీయ సత్యం.

## స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

**- మాజీ ఐ.పి.ఎస్.అధికారి డాక్టర్ సి. ఎన్.గోపినాథ్ రెడ్డి**



**వెలుతురు, హైదరాబాద్ జనవరి 12 :** భారతీయ యువతను అద్భుతంగా ప్రభావితం చేసిన స్వామి వివేకానందను ఆద ర్శంగా తీసుకోవాలని మాజీ ఐ.పి.ఎస్. అధికారి డాక్టర్ సి.ఎ న్.గోపినాథ్ రెడ్డి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం త్యాగరాయగానసభలోని కళా వెంకట దీక్షితులు కళావేదికలో శ్రీస్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వా మి వివేకానంద జీవితచరిత్రపై కవి సమ్మే ళనం, అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వల చేశారు. అనంతరం స్వా మి వివేకానంద స్ఫూర్తి అవార్డు గ్రహీతలు ఉన్నం వెంకటేశ్వర్లు, కుండా భాస్కర్, ఎస్.రామచంద్రరావు, ఆలియాభాను, డాక్టర్ వై.శ్రీనివాస బాబు, డాక్టర్ ఆమంచ అంజయ్య, దుబ్బా భాస్కర్, ఎల్.అను రుద్ర రెడ్డి, ఎమ్.ఎస్.కె.షా, బత్తిన నర సింహులు గౌడ్, ఎమ్.డి.శ్రీనివాస్ లను ఘనంగా అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవారత్న డాక్టర్ మునగా రామ మోహనరావు, విశ్రాంత రెవిన్యూ అధికారి ముద్దపాటి సూర్య నారాయణ, సేవార త్న వడ్లకొండ వెంకట్రావు, మేడిది వెంకట సుబ్బయ్య ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మేడిది వెంకటేశ్వర రావు, కనకదు ర్గ నృత్య విభావరి డైరెక్టర్ లయన్ నిర్మలా ప్రభాకర్, కుసుమ ధర్మన్న కళా పీఠం అ ధ్యక్షురాలు డాక్టర్ రాధకుసుమ, అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమో హన్ రాజు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజను విక్రయిస్తే కఠిన చర్యలు



**బషీర్ బాగ్ వెలుతురు 12 జనవరి:** సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిషేధిత చైనా మాంజ విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తప్పవని అబిడ్స్ ఇన్స్పెక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు చైనామంజ వాడడంలో పలు ఘటనలు చోటు చేసుకుంటున్నా నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని వారు తెలిపారు అదే సమయంలో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు చైనా మాంజ ను అమ్మిన కొన్న ఎవరికైనా తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు

## ఓబీసీలకు రూ.2 లక్షల కోట్ల కేటాయింపు చేయాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్.**




**బషీర్ బాగ్ వెలుతురు 12 జనవరి :** ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న 2026–27 కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలు సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న ఓబీసీల అభివృద్ధికి ఇది అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. మండల్ కమిషన్ అంచనాల ప్రకారం ఓబీసీలు దేశ జనాభాలో సగానికి మించినప్పటికీ, వారి సామాజిక––ఆర్థిక పరిస్థితి ఇప్పటికీ వెనుకబడి ఉందని గుజ్జ సత్యం తెలిపారు. విద్య, ఉద్యోగాలు, ఆర్థిక సహాయం, సామాజిక అభివృద్ధి వంటి రంగాల్లో ప్రత్యేక పథకాల ద్వారా ఓబీసీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు తగిన స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేయడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సౌత్ ఇండియా ఇంచార్జ్ సూర్యనారాయణ జిల్లా నరేందర్ వెంకటేష్ జయరాజ్ సతీష్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుని బోధనలు స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలి

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**





**హైదరాబాద్ వెలుతురు జనవరి 12:** భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న విశ్వాసాన్ని బలంగా వ్యక్తపరిచిన స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా ఆయన బోధనలు దేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి కూడా ఉపయోగపడుతు న్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.నేటి ప్రపంచంలో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా ఎంతో ముఖ్యం అని ఆయన చెప్పారు.పేదరికం అజ్ఞానం అసమానతలే భారతదేశానికి అసలైన శత్రువులని ఆయన అభివర్ణించారు. ఆయన బోధనాల్లో సేవకు ఉన్న స్థానం ప్రత్యేకమైనది.యువతను సేవాభావం పెరిగినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సంభవిస్తుందని చెప్పారు.1893లో చికాగో ప్రపంచ మత సభలో ఆయన చేసిన ప్రసంగం ఇప్పటికీ నభూతో నభవిష్యత్

## డి ఏ ప్రకటన పట్ల టీజీవో నేతల హర్షం



**హైదరాబాద్ వెలుతురు జనవరి 12:** టీజీవో సెంట్రల్ అసోసియేషన్ డైరీ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒక డిఏ ప్రకటించిన సందర్భంగా టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్. కార్యదర్శి ఏమే ఖాదర్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న . రమణ. ఏంజులా రెడ్డి. డాక్టర్ సురేందర్. కృష్ణమాచారి. రమేష్. శ్రీనాథ్. మాల్వీత ఉద్యోగ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉన్న ఉద్యోగులందరూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ రాబోయే రోజుల్లో మంచి సేవలు అందిస్తూ ముందుకు కొనసాగుతామని తెలియజేశారు

# సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్స్




- ఎస్సీ హాస్టళ్లలో కరువైన మౌళిక వసతులు
- వార్డెన్ల నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- లంచ్ లో గొడ్డు కారం.
- పడుకోవాలంటే నల్లుల బెడదా
- అద్దె భవనాలతో ఆగమాగం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

**మలక్ పేట్, వెలుతురు జనవరి 12 (రాహుల్ కశ్యప్):**


**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ ఎస్సీ వసతి గృహలలో మౌలిక సదుపాయాలు, అపరిశుభ్రతతో విద్యార్థుల పరిస్థితి ఆందోళన కరంగా మారింది. ప్రధానంగా హైదరాబాద్ లో సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై బాధ్యత వహించాల్సిన వార్డెన్ల పర్యవేక్షణ లోపం కారణంగా ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వచ్చి ప్రభుత్వ హాస్టల్స్ లో ఉంటున్న విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.**











హాస్టళ్లలో పరిశుభ్రత లోపించడం ప్రధాన సమస్యగా మారింది. గదులు, ప్రాంగణాలు, బాత్‌రూములు సకాలంలో శుభ్రం చేయకపోవడంతో అస్వచ్ఛత నెలకొంది. ఎటు చుసిన దుర్గంధం వెదజల్ళుతుంది. అయ్యో బాబోయ్ మేము ఉండలేము అంటూ విద్యార్థులు గగ్గోలు పెడుతున్నా ఆర్థిక పరిస్థితుల కారణంగా ఉండటం తప్పడం లేదు.

### కునుకు రానివ్వని నల్లులు

పొద్దాంతం కష్టపడి చదువుల వేటలో ఉన్న విద్యార్థులకు సేద తీరుదాం అని అనుకునే సమయానికి రూమ్ లలో నల్లుల బెడద పెరిగి విద్యార్థులు నిద్రలేమితో పాటు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఎన్ని సార్లు చెప్పిన శుభ్రత విషయంలో వార్డెన్లు పట్టించుకోని పరిస్థితి.

### నాసిరకమైన భోజనం..

సంక్షేమ హాస్టల్స్ లకు ఎంతగానో నిధులు కేటాయిస్తున్నాం అని చెబుతున్న ప్రభుత్వం నిర్వహణ విషయంలో ఏం పట్టనట్టే చేస్తున్నారు. సివిల్ సప్లై నూకల బియ్యం సరఫరాతో ఇబ్బందులు పడుతున్నామని వార్డెన్లు ఆందోళన చెందుతున్న, భోజన నాణ్యతలో ఎలాంటి మార్పు కనపడటం లేదు. సరిగ్గా ఉడకని అన్నం, నాణ్యత లేని కూరలతో భోజనం అందిస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. కొద్ది మందికి సరిపడా అన్నం పెట్టి మిగిలిన వారికి గొడ్డు కారం పెడుతున్నారని, అలాంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెనూ పాటించాల్సిన చోట మెనూకి ఎలాంటి దిక్కే కనపడటం లేదు. మెనూ బోర్డులు కూడా దర్శనం ఇవ్వని పరిస్థితి.

### కలుషిత నీటితో అనారోగ్యాల పాలు..

ప్రతీ సంక్షేమ హాస్టల్ లలో వాటర్ ప్లాంట్ పెట్టాలని ప్రభుత్వం చెబుతున్నా వార్డెన్లు మాత్రం వాటిని వాడటమే మర్చిపోయారు. వాటర్ ప్లాంట్ లు ఉన్నా. అవి నిర్వీర్యం అయ్యి, ఫిల్టర్ వాటర్ తెచ్చుకోలేక బోరు నీళ్లు తాగి కలుషిత నీటితో అనారోగ్యాల పాలవుతున్నారు.

ఈ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వార్డెన్లు తగిన చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థులు విమర్శిస్తున్నారు. పర్యవేక్షణ, నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే హాస్టళ్ల పరిస్థితి ఇలా తయారైందని వారు అభిప్రాయపడుతున్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో ఈ పరిస్థితులు కొనసాగితే వారి విద్య, ఆరోగ్యం రెండింటిపైనా ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపరచాలని విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు. ఇవి ఇలాగే ఉంటే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నడవటం కష్టమేనని నిపుణులు చెబుతున్నారు.

# వృత్తి నైపుణ్యాల ద్వారా దివ్యాంగుల సాధికారత

**- 'మానస' లో మానసిక దివ్యాంగ యువతకు తోటపని శిక్షణ ప్రారంభం**







**హైదరాబాద్ వెలుతురు 12 జనవరి:** స్వామి వివేకానంద 163వ జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా "వృత్తి నైపుణ్యాల ద్వారా దివ్యాంగుల సాధికారత" అనే అంశం పై మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థలో సెమినార్ కార్యక్రమం జరిగింది. తోటపని లో పాల్గొనటం ద్వారా మానసిక దివ్యాంగులలో సైతం ఉల్లాసం ఆత్మనిర్భరత పెరుగుతాయని గౌరవ అతిధిగా విచ్చేసిన సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ నిపుణులు శ్రీ జి. నాగరత్నం నాయుడు పేర్కొన్నారు. తమ కాళ్ళమీద తాము నిలబడేటట్లు చేయటమే విద్య లక్ష్యంగా ఉండాలని స్వామి వివేకానంద పేర్కొనటాన్ని గుర్తు చేసారు. భూమాత వడిలో ప్రకృతితో మమేకం కావటం వల్ల అనేక శారీరక మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం సెక్రటరీ జనరల్ శ్రీ పి. సదానందం మాట్లాడుతూ మానసిక దివ్యంగులలో ఇంద్రియ నైపుణ్యాలు మెరుగు పరచటం, బాధ్యతా భావం, జట్టు పని పెంపొందించే లక్ష్యంతో మానసలో మొక్కల నర్సరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక విద్య మరియు ఫీజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ మరియు బిహేవియర్ థెరపీ సేవలు అందిస్తున్న మానస వంటి స్వచ్ఛంద సేవా సంస్థలకు చేయూత అందించటం సమాజంలో ప్రతిఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రముఖ పర్యావరణ నిపుణురాలు, కేంద్ర ప్రభుత్వం నియమించిన పర్యావరణ సంబంధిత తెలంగాణా రాష్ట్ర మూల్యాంకన నైపుణ్య సంస్థ సభ్యురాలు డాక్టర్ సరిత సజ్జ మాట్లాడుతూ నాగరికత మనుగడ కొనసాగాలంటే పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి లక్ష్యాల మధ్య సమతుల్యత పాటించటం తప్పనిసరి అని పేర్కొన్నారు. హస్తకళలు, కుట్టుపని, ఆహార ఉత్పత్తి వంటి వృత్తి విద్యాలతో పాటు కొత్తగా నర్సరీ రంగంలో సైతం మానసిక దివ్యాంగులకు శిక్షణ ఇచ్చే ప్రయత్నం 'మానస' చేయటం అభినందనీయం అని పేర్కొన్నారు. శూన్య టాక్స్ సోలుషన్స్ పార్టనర్ కె. నరసింహా రావు మాట్లాడుతూ సామాజిక ఉపయుక్త ఉత్పాదక పని తాను జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకొన్నప్పుడు ఒక బోధనా విషయంగా ఉండటం అనేక పనులు సొంతంగా చేసుకొనే నేర్పరితనం తనకు అలవాడేటట్లు చేసిందని పేర్కొన్నారు. చలకుర్తి క్యాంప్, నల్లగొండ జిల్లాలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రారంభ కార్యక్రమం సరిగ్గా 39 సంవత్సరాల క్రితం ఇదేరోజున జరిగిందని, ఆ విద్యాలయంలో చదువుకొన్న అనేకమంది మిత్రులు పూర్వ విద్యార్థులు నలుగురు నవోదయ ఉపాధ్యాయులతో కలిసి మానసిక దివ్యంగులతో కలిసి మానస లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉన్నాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానస ప్రత్యేక పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అతిధులను అలరించారు. కార్యక్రంలో పాల్గొన్న ప్రత్యేక విద్యార్థుల తల్లిదండ్రులు, అతిధులు ప్రత్యేక విద్యార్థులతో కలిసి ఔషధ మొక్కలతో సహా అనేక మొక్కలు నాటటంలో ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మానస అధ్యక్షులు డాక్టర్ దినేష్ కుమార్, కోశాధికారి సి. వి. సుబ్బా రావు. మానస సిబ్బంది పలువురు స్వచ్ఛంద సేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# రిటైరైన ఉపాధ్యాయులకు నెలలోపు పెన్షన్ బకాయిలు అన్ని చెల్లించాలి

**- ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ఏకమొత్తంలో చెల్లించాలి.**

**- PRC ప్రకటించి పెండింగ్ డిఎ లు చెల్లించాలి**




**సంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 12:** TPTF సంగారెడ్డి జిల్లా శాఖ ఉద్యోగ ఉపాధ్యాయులు మరియు పెన్షనర్ల సమస్యలపై చర్చించడం కొరకు సోమవారం రోజున TPTF జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (SGPAT) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అర్వీని రాజేంద్ర బాబు, ఎం. నర్సింగ్ రావు, ఫెడరేషన్ సీనియర్ నాయకులు ఇంజమూరి రఘునందన్, TPTF రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎం. సోమ శేఖర్ SGPAT రాష్ట్ర నాయకులు పురుషోత్తం,దేశ్ పాండే, యాదయ్య, లక్ష్మీ నారాయణ, నర్సయ్య తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో పెట్టిన బిల్లులన్నీ ఏకమొత్తంలో చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒక నెల వ్యవధిలో అన్ని రకాల పెన్షన్ బకాయలు అన్నీ చెల్లించాలని గత మూడేళ్ల నుండి ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న PRC ని ప్రకటించి వెంటనే అమలు చెయ్యాలని, పెండింగ్ లో ఉంచిన 5 డిఏ లను వెంటనే ప్రకటించాలని వక్తలు డిమాండ్ చేశారు. మొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సోమవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులకు 1 కోటి రెండు లక్షల ప్రమాద భీమా కల్పిస్తామన్నారు. కల్పించండి. వద్దనము. కానీ ప్రమాద భీమా తో పాటు ఉద్యోగులు, పెన్షనర్లు నాణ్యమైన వైద్యం పొందేలా ఆరోగ్య భీమాను ముందు కల్పించండి. హెల్త్ కార్డులు సక్రమంగా అమలయ్యేలా ఉపయోగంలోకి తీసుకరాగలరు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ డబ్బులు మరియు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ ఇతర రిటైర్మెంట్ బకాయిలు అన్నీ కూడా రిటైర్ అయిన నెల లోపుగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాము.




ఈ కార్యక్రమంలో TPTF రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సంజీవయ్య, భూమి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చయ్య, విజయ భాస్కర్, జిల్లా కౌన్సిలర్ ఆనందం, సామెల్, సీనియర్ నాయకులు కిషన్ తదితరులు పాల్గొన్నారు

## పూలమ్మ కి నివాళులర్పించిన సర్పంచ్ వార్డు సభ్యులు



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 12:**
నార్కెట్ పల్లి పట్టణం 6వార్డు కి చెందిన పెరుమాండ్ల పుల్లామ్మ అకాల మరణం చెందినారు వారికి పూలమాల వేసి శ్రంద్ధాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ మరియు వార్డు సభ్యులు 6. వ వార్డు బకారం జనార్దన్ 5. వ వార్డు మంద ఉమ గిరి ప్రసాద్ గ్రామ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన పందిరి విష్ణు

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 12:**




నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై గా పందిరి విష్ణు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది పలువురు ప్రముకులు విష్ణు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని అందుకు సహకరించాలని ప్రజలని కోరారు . అలాగే అసాంఘిక , చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్ పై పలు ఆరోపణలు రావడంతో ఎస్సీ కార్యాలయంలో అటాచ్ చేశారు

## కోదాడ పట్టణంలో కార్ల రాజేష్ తల్లి లలితమ్మను కలిసిన నార్కట్ పల్లి MRPS నాయకులు

**- MRPS జిల్లా నాయకులు వడ్డేపల్లి నాగరాజు**

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 12:**



కోదాడ పట్టణ కేంద్రంలో కార్ల రాజేష్ సంతాప సభ సందర్భంగా గత 52 రోజుల క్రితం పోలీస్ లాకప్ డెర్త్ అయిన కార్ల రాజేష్ తల్లి కర్ర లలితమ్మను MRPS జిల్లా నాయకులు వడ్డేపల్లి నాగరాజు కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ ప్రధానంగా కర్ల రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే డిస్మిస్ చేయాలని , వెంటనే అరెస్టు చేయాలని ... మరియు ఈ సంఘటనలో భాగస్వాములైన పోలీసులందరిని తక్షణమే సస్పెండ్ చేయాలని .... ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్లే వరకు కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేదాకా పోరాడుతాం అని తెలిపారు అదేవిదంగా మేము ఎల్లవేళల మీ కుటుంబానికి తోడుగా ఉంటామని ఆ తల్లికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి పెద్ద మాదిగ లింగాల వేణుగోపాల్ మాజీ ఉప సర్పంచ్ సిరిపంగి స్వామి వార్డు సభ్యులు మంద ఉమ గిరి ప్రసాద్ MRPS నాయకులు బోడ శంకర్ లింగాల యాదయ్య మంద శంకర్ దైద నాగరాజు కొత్తూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి –( MRPS) నార్కట్ పల్లి మండలం

## గుండాలలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ విజయవంతం



**గుండాల, జనవరి 12 (వెలుతురు):**
గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని సోమవారం గుండాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. మండల ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గుండాల ఎస్సై తేజం రెడ్డి, ఎంపీడీవో చండీరాణి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపిఓ సలీం, ఎంఈఓ అగ్గి రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం కప్ టార్చ్ ర్యాలీని విజయవంతం చేశారు.

## నూతన సర్పంచులకు పరిచయ - సన్మాన కార్యక్రమం



**గుండాల, జనవరి 12 (వెలుతురు):**
గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచుల పరిచయాలు, సన్మాన కార్యక్రమం ఎంపీడీవో చండీరాణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ పేర్లు వెల్లడిస్తూ పరిచయాలు చేసుకున్నారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు. గ్రామాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో చండీరాణి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అగ్గి రాములు, ఎంపీఓ సలీం, వెటర్నరీ డాక్టర్ యాకూబ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి ప్రవీణ్, స్థానిక ఎస్సై ఎం. తేజం రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర

**రామన్నపేట వెలుతురు జనవరి 12:**



రామన్నపేట మండలం లోని నిదానపల్లి శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ దిన దిన అభివృద్ధి చెందుతున్న మల్లన్న సన్నిధి నిత్యం భక్తులతో కల కలకలడుతూ కన్పించడం చాలా సంతోషం గా ఉంది అన్నారు రానున్న రోజుల్లో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా కోరుకుటున్న అని అన్నారు

## అభివృద్ధి కి నోచుకోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు

**- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 12:**
చిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 2 కోట్లతో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... బిఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సారథ్యంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులను ప్రారంభించాము.. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నేడు ఈ నిర్మాణ పనులను నిలిపివేసింది. పట్టణాన్ని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నాడు అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశాం. అందులో భాగంగానే ప్రజలకు అవసరమైన సౌకర్యాలతో కూడిన సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి రూ. 2 కోట్లు కేటాయించాము.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే అన్ని మంజూర్లు ఇచ్చి పనులు కూడా ప్రారంభించాము.. కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అలసత్వం, నిర్లక్ష్యం, చేతకాని తనంతో ఆ పనులను నిలిపివేసింది.. తాము చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను ధ్వంసం చేసి, తమ హయాంలో మంజూరైన పనులకే మళ్లీ శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ వైఖరికి నిదర్శనం... ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పటివరకు ఒక్కరోజైనా పట్టణ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించలేదంటే ఆయనకు ఈ ప్రాంతంపై ఎలాంటి ఆలోచన ఉందో పురవాసులు ఆలోచన చేయాలి.. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మార్కెట్ యార్డు కాంప్లెక్స్ నిర్మాణానికి దాదాపు కోటిన్నర నిధులు మంజూరు చేసి,



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పనులు పూర్తిచేశాము.. తాము పూర్తి చేసిన కాంప్లెక్స్ శిలాఫలాకాన్ని తొలగించి కొత్త శిలాఫలకంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడం గత రెండేళ్లలో పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ఏం చేశారో ప్రజలకు తెలియజేస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. సంక్షేమ పథకాల అమల్లో కొర్రీలు పెడుతూ పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు... మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున ప్రజలను మభ్య పెట్టే పనిలో నిమగ్నమై ఉన్నారు.. పట్టణ ప్రజలు ఆలోచించి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను..

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ గరిక సత్యనారాయణకు ఘన సన్మానం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 12:**
రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరిక సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో నన్ను ఆదరించి నాకు సర్పంచ్ గా అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని గ్రామాల్లో వీధిలైట్లు మంచినీటి సమస్య సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యలు రాకుండా చూస్తానని ,గ్రామాల్లో కుక్కల పందుల కోతుల బెడద లేకుండా ఇప్పటికే పాలకవర్గం తీర్మానం చేసి చర్యలు చేపడుతున్నామని భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కొరకు నేను చేసే పనులకు పూర్తిగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కందుల హనుమంతు కార్యదర్శి పిట్టల మచ్చ గిరి. డైరెక్టర్ రేపాక రాజు, పెద్ద బోయిన మీనమ్మ, బైరబోయిన వేణు, ఉప సర్పంచ్ మోటి రమేష్. 10.వ వార్డ్ మెంబర్ కందుల.



అండాలు. నకరికంటి పార్వతమ్మ,సుదర్శన్, నూర్జహన, అన్వర్, మహేష్, కవిత, లింగసామి, అనిత, యాదయ్య. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జమీర్ నాయకులు. నాసర్ జేల్లా వెంకటేశం, బషీర్, సురేందర్, బచ్చ రాములు, శంకర్. మహిళ సొసైటీ ఉపాధ్యక్షులు రేపాక పోచమ్మ, భాగ్యమ్మ, లలిత, ఇంద్రమ్మ, రాములమ్మ, అనసూయ, పద్మ, శంకరమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల గ్రామంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 12:**
భారతీయ జనతా పార్టీ మునిపంపుల గ్రామ శాఖ అధ్యక్షుడు తెల్కలపల్లి గిరి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు యాదాసు లక్ష్మణ్ కుమార్( రెండవ వార్డ్ నెంబర్) మాట్లాడుతూ ఆయన ఆశయ స్పూర్తి తో యువత ముందుకు నడవాలని యువత దేశానికి వెన్నుముకని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రధానమంత్రి యువ వికాస్ లాంటివి దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డోగిపర్తి భాస్కర్, ఏలూరు రవి, చోల్లేటి చంద్రశేఖరా చారి, బూడిద కిరణ్,




సురేపల్లి వీరేందర్, పున్న శ్రీకాంత్, బుడద చింటూ, బేతు ధర్మేందర్, గాదే శ్రీకాంత్, సూరపల్లి నరేష్, మామిండ్ల రామ్, నాగేందర్, కూరెల్ల రామకృష్ణ చారి, మధు, కానుకుంట్ల నరేష్, మారయ్య, ప్రశాంత్, మిరియాల వెంకటేష్, ఏలూరి నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రైడ్ భారతరత్న అవార్డు-2026 అందుకున్న వినాయక్ పవర్

**- సేవా భావానికి లభించిన ప్రతిష్ఠాత్మక గుర్తింపు...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 12:**
హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా–సాంస్కృతిక శాఖ సృజన ఆధ్వర్యంలో, వల్లూరి ఫౌండేషన్ నిర్వహించిన ప్రైడ్ భారతరత్న అవార్డు–2026 ప్రదానోత్సవం శుక్రవారం ఘనంగా




జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణ ఫిలిం చాంబర్ చైర్మన్ పీ. రామకృష్ణ గౌడ్ హాజరయ్యారు. అలాగే సరస్వతి ఉపవాసకులు దేవదా శర్మ, వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వీఆర్. శ్రీనివాస్ పెద్దలు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 2020 నుంచి 2025 వరకు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడంలో కీలక పాత్ర పోషించినందుకు సంగారెడ్డి జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్, అఖిలభారత గిరిజన సమైక్య వర్కింగ్




ప్రెసిడెంట్ అయిన వినాయక్ పవర్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా, మానవ హక్కులు, గిరిజనుల సమస్యలు, మహిళల హక్కుల పరిరక్షణలో వినాయక్ పవర్ చేసిన సేవలను వారు ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చీఎ=జ వైస్ చైర్మన్ గోవింద్ రాథోడ్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వింగ్ మస్తాన్ బేబీ, అమీన్పూర్ మహిళా వింగ్ ప్రతినిధి అమృత, పటాన్‌చెరు విజయకుమారి, కవిత తదితరులు పాల్గొన్నారు. అలాగే జావిద్, సలీం, డాక్టర్ నారాయణ తదితర ప్రముఖులు హాజరై అవార్డు గ్రహీతను అభినందించారు. ప్రజాసేవ రంగంలో విశిష్ట కృషి చేసిన వారిని గుర్తించి ప్రోత్సహించడమే ఈ అవార్డు లక్ష్యమని వల్లూరి ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

## టికెట్ నంబర్ వేరు - బస్సు నంబర్ వేరు..!

**- జహీరాబాద్ గుండా అక్రమంగా నడుస్తున్న కర్ణాటక బస్సులు...**

**- చర్యలు తీసుకోవాలంటూ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కి ఢీఓX వినతి...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం గుండా ప్రయాణిస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన కొన్ని బస్సుల్లో ప్రయాణికులకు ఇస్తున్న టికెట్లపై ముద్రించిన బస్సు నంబర్‌కు, వాస్తవంగా రోడ్డుపై నడుస్తున్న బస్సు నంబర్‌కు పొంతన లేకుండా బస్సులు నడుపుతున్నారని డివైఎఫ్ఐ జహీరాబాద్ పట్టణ కమిటీ కార్యదర్శి జే. శ్రీకాంత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధంగా నంబర్‌ల తేడాతో బస్సులు నడపడం పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇటువంటి అక్రమాల వల్ల ప్రయాణికుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురైతే బాధ్యత ఎవరు వహిస్తారన్న ప్రశ్నకు సమాధానం లేదని అన్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని కోరుతూ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (వీఎ×)కు డివైఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, టికెట్‌పై ఉన్న నంబర్, బస్సుపై ఉన్న నంబర్ వేరుగా ఉందని ప్రశ్నిస్తే, "మేము ఉద్యోగులం, అధికారులతో మాట్లాడాలి" అంటూ కండక్టర్లు, డ్రైవర్లు చేతులెత్తేస్తున్నారని తెలిపారు. ప్రమాదం జరిగితే తమకు ఏమి తెలియదని చెప్పడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఇలాంటి బస్సులన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను వెంటనే సీజ్ చేయాలని, సంబంధిత ఆర్టీసీ అధికారులు, బస్సు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు తిరుపతి డిమాండ్ చేశారు. ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడే ఈ అక్రమాలను వెంటనే అరికట్టాలని, లేకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జోనా నరేష్, సంగమేశ్వర, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బోగారం గ్రామంలో స్వామి వివేకానంద164 వ జయంతి వేడుకలు

**- బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 12:**
వివేకానంద 163 వ జయంతి సందర్భంగా బోగారం గ్రామంలో స్వామి వివేకానంద స్టాచ్యూ కి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి. మాట్లాడుతూ యువతకు ఆదర్శవంతుడు దేశ ప్రతిష్టని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి యువత వివేకనందని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని వివేకానంద కన్న కలలని సహకారం చేయాలని యువతకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య. జిల్లా యువ మోర్చా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు. బిజెపి నాయకులు బెల్లి లింగస్వామి, రచ్చ మోహన్, బూత్ అధ్యక్షులు సింగు శంకర్ రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ చైర్మన్ గా నియమితులైన మందడి ప్రభాకర్ రెడ్డి కి ఘన సన్మానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 12:**
మదర్ డెయిరీ చైర్మన్ గా నియమితులైనా సందర్భంగా మర్యాదపూర్వకంగా మందడి ప్రభాకర్ రెడ్డి ని కలిసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి మరియు మాజీ జెడ్పీటీసీ పున్న జగన్మోహన్.

## ముగ్గుల పోటీకి చక్కని స్పందన





**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 12 :**
సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ మహిళలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. న్యాయ నిర్ణీతలుగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సతీమణి జయశ్రీ రెడ్డి,పద్మశాలి మహిళా విభాగం సభ్యులు వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి 5,111 రూపాయలు ఐశ్వర్య, రేణుక,శిల్ప ముక్త రెండవ బహుమతి 3,111 రూపాయలు పూజ,వైష్ణవి,హేమలత,అరవింద మూడవ బహుమతి 2,111 చైత్రిక, కృష్ణవేణి, సునీత, కావేరిలు గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతిని ఆలయ నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్త మార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనరల్ వార్తలు

## ముగ్గుల పోటీ కార్యక్రమంలో ద్వితీయ విజేతగా స్నేహ..



**హైదరాబాద్ వెలుతురు జనవరి 12:**
ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో రెండవ విజేతగా హిమాయత్ నగర్ డివిజన్ రాజ్ మహల్ లా కి చెందిన బి స్నేహ నిలిచారు . వారితోపాటు ఇంకో ముగ్గురు విజేతగా నిలిచారు విజేతలకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మైనారిటీ మినిస్టర్ లక్ష్మణ్, ఎంపీ బలరాం నాయక్, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్,నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మరియు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.

## ఆరుట్ల గ్రామం లేనిన్ నగర్ పడమట బస్తీలో స్థానాల గదులకు బోరు వేయించి మోటార్ బిగించాలి

**- మంచాలఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన లేనిన్ నగర్ బస్తీ వాసులు**



**మంచాల వెలుతురు జనవరి 12:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామ నికి చెందిన లెనిన్ నగర్ పడమటి ఎస్సీ బస్తి వాసులు స్మశాన వాటిక స్థానాల గదుల దగ్గర బోరువేసి మో టార్ బిగించాల ని కోరుతూ మంచా ల మండలం ఎంపీడీవో అధికారి అన్నారం బాలశంక ర్ కు వినతి పత్రం అందజేసిన లేనిన్ నగర్ బస్తీవాసులు ఈ సందర్భంగా ప్రజా సంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ మా ట్లాడుతూ ఆరుట్ల గ్రామంలోని లెని న్ నగర్ పడమటబస్తి సంబంధించి న స్మశాన వాటికలో స్థానాల గదులు నిర్మించి మూడు సంవత్సరాలు అవుతున్న స్థానాలు చేయడానికి నీరు లేక లెనిన్ నగర్ వాసులు ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి స్మశాన వాటిక స్థానాల గదుల దగ్గర బోరు మోటర్ కు నిధులు మంజూరు చేసిస్థానాల గదుల దగ్గరనీటి కొరత లే కుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరు తున్నాం అలాగే ఎల్లమ్మదేవాలయం ముందు నుండి 200 మీటర్ల వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు మంజూరు చేసి సిసి రోడ్డు వేయగలరని ప్రభుత్వాన్ని కో రుతున్నాం ఈ కార్యక్రమంలోలేనిన్ నగర్ బస్తీ వాసులు బొడ్డు విజయ్ కుమార్ జోగు ఎల్లయ్య కొండి గారి శంకరయ్య జోగు శేఖర్ జోగుయాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**- యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద**

**- కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



**మంచాల వెలుతురు జనవరి 12:**
మంచాల మండలం స్వామివివేకా నంద జయంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలో వివేకానంద స్వామి విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీనాయకులు స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి వివేకానందుడని ఆయన బోధనలు నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరిఎల్లేష్ ఆరుట్ల వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్ అనంగల్ల జగన్నాధం మాజీ కోఆప్షన్ సభ్యులుఎండి సలాంకాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్ మారసురేష్ వెదిరే రమణారెడ్డి ఎన్నిదులసురేష్ అంతటి కృష్ణగౌడ్ అమంచ జగన్ నూకం మల్లేష్ ముదిరాజ్ పాండాల శ్రీనివాస్ గౌడ్ భాస్కర్ రైనా దాసరమోని అశోక్ ముదిరాజ్ బుడిగల పరమేష్ ఎన్నిదుల మధు ఆర్ల బీరుమల్లేష్ ఎండి అశ్రఫ్ నూకం రాయుడు ముదిరాజ్ తదితరులుపాల్గొన్నారు.

## లోయపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ కాలనీ క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన వార్డు సభ్యుడు మిద్దె నవీన్ గౌడ్


**- యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలి లోయపల్లి గ్రామం 11వ వార్డు సభ్యుడు మిద్దె నవీన్ గౌడ్**



**మంచాల వెలుతురు జనవరి 12:**
మంచాల మండలం లోయపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా క్రీడోత్సాలు నిర్వహిస్తున్న చత్రపతి శివాజీ కాలనీ లోయపల్లి ప్రీమియర్ లీగ్ మ్యాచ్ లో(ఎల్ పి ఎల్) క్రీడాకారుల కు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన లోయపల్లి గ్రామం 11వ వార్డు స భ్యుడు మిద్దె నవీన్ గౌడ్ ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మాట్లాడుతూ లోయపల్లి గ్రామంలో యూవత క్రీడా రంగంలో రానించాలని చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లి క్రీడల్లో బాగా రాణించాలి అని అన్నారు యువకులకు ఎల్లప్పుడూ నేను ఏదో ఒక రూపంలో సేవ చేస్తాను అనిఅన్నారు ఈ కార్యక్రమంలో లోయపల్లి మాజీ ఉపసర్పంచ్ కొప్పుల వెంకటేష్ మిద్దె సాయికుమార్ గౌడ్ వార్డు మెంబెర్స్ బైరు సంధ్య యాదయ్య ఎన్ వెంకటేష్ అదేవిధంగా చిట్టీ రామస్వామి సుగురి కృష్ణ గుర్రాల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన యువ సైనిక్ యూత్

**చిట్యాల వెలుతురు జనవరి 12:**



తాళ్ల వెల్లంల గ్రామంలో యువసైనిక్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి సన్మానం చేయడం జరిగింది. గ్రామ యువత గ్రామ అభవృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పజ్జూరి అజయ్ కుమార్ రెడ్డి నూతన సర్పంచ్ జోగు సురేష్ ఉప సర్పంచ్ పామునుగుల్ల సునీత బూచి రాములు వార్డ్ మెంబర్స్ పానుగుల్ల అండాలు నల్లబెల్లి రమేష్ నల్లబెల్లి నరేష్ నక్క పవన్ జనగం నరసింహ ఆర్ఎంపి నకరికంటి నాగేష్ నక్క యాదగిరి ఏడుకొండ కృష్ణ యువత గ్రామ పెద్దలు పాల్గొని నిర్వహించడం జరిగింది

## జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**- యువత స్వామి వివేకానంద బాటలో నడవాలి**

**- ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్**



**మంచాల వెలుతురు జనవరి 12:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో స్వామి వివేకానంద 163 వ జయంతిసందర్భంగా ఆరుట్ల గ్రామంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వివిధ పార్టీల నాయకులు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ ఆరుట్ల గ్రామసర్పంచ్ మనిపాటి శోభ కుమార్ ఉపసర్పంచ్ నూకం రాజుముదిరాజ్ ఈ సందర్భంగామాట్లాడుతూ స్వామి వివేకానంద చూపిన బాటలో యువత నడవాలనియువత స్వామి వివేకానందగారు చెప్పినట్లు తమ వ్యక్తిగత అభి వృద్ధితో పాటు సమాజసేవలో ఉండాలని కోరారు ప్రతి రోజు సొంతం సమయాన్ని తన శరీర, మానసిన ఉల్లాసనికి కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాయువజన సంఘాల అధ్యక్షులు నూతనగంటి శేఖర్ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి జానీపాష గ్రామ గొర్రె మేకల పెంపక దారుల సహకార సంఘం చైర్మన్ చిందం జంగయ్య జిల్లా నాయకులు కొంగరి వెంకట్ రెడ్డి మొర్రి ఐలయ్య, ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు పున్నం రాము.మాడ్గుల బాలమణి కృష్ణగౌడ్ మొర్రి పద్మ ఐలయ్య లాలగారి మనమ్మ సతీరి సత్యం,నాయకులు మంకు వినోద్ ముద్దం శ్రీనివాస్ సంతోష్ అచ్చన రవితవిటి నర్సింహాముదిరాజ్ పోలగొని శ్రీకాంత్ ముదిరాజ్ కొత్తపల్లి సాయి గౌడ్ కేశవ్ తదితరులుపాల్గొ న్నారు

## ఆరుట్ల బస్టాండ్ ఆవరణలో వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ

**- ప్రజల మౌలిక వసతుల సౌకర్యాలకే మొదటి ప్రాధాన్యత**

**- ఆరుట్ల గ్రామసర్పంచ్ మనిపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్**





**మంచాల వెలుతురు జనవరి 12:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల నుండి గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు గ్రామ అభివృద్ధిలో భాగం గా బస్ స్టాండ్ కచ్చిర్ వద్ద మరియు శ్రీ వేణుగోపాలస్వామి(రామాలయం) దేవాలయం ఆవరణలోమరుగుదొడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ వార్డు సభ్యులు ఈ సందర్భంగా సర్పంచ్ ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం అనిఅన్నారు రానున్న 15 రోజులు యొక్క నిర్మాణం పనులు పూర్తి చేయించడం జరుగుతుందిఇతర గ్రామాల నుండి వచ్చేప్రజలకు మరియు దేవాలయంలో నిద్ర చేసే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఆలోచనతోనే ఈయొక్కఅభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారుఈకార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలుకలవెంకటేష్ వార్డు సభ్యులు పున్నం రాము సాతిరిసత్యం మాడ్గులబాలమణి కృష్ణగౌడ్ మొర్రిపద్మ ఐలయ్య లాలగారి మణెమ్మపంది శేఖర్ మానిపాటి బాను మహమ్మద్ ఇమ్రా న్ ఆనంగళ్ళజగన్నాధంగ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి అండగా ఉండి వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పి ఆర్ధిక సాయం చేసిన దిడ్డికాడి భగత్



**భువనగిరి వెలుతురు జనవరి 12 :**
సోమవారం రోజున భువనగిరి పట్టణం లోని స్థానిక 7 ఏడవ వార్డు హనుమన్ వాడకు చెందిన బెజ్జబోయిన విజయ భర్త ప్రథమ వర్ధంతి సందర్భంగా వారిని పరామర్శించి వారి కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేసిన ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ మీ దిడ్డికాడి భగత్. ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులు కూడా ఇప్పించి ధైర్యంగా ఉండాలని సూచించిన మాజీ కౌన్సిలర్ దిడ్డికాడి భగత్ ఈ కార్యక్రమంలో ఏడో వార్డు టిఆర్ఎస్ అధ్యక్షుడు నరాల రమేష్ మరియు టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొండ్రి రాము తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ యూత్ అసోసియేషన్ బహుమతుల ప్రధానోత్సవం



**భువనగిరి వెలుతురు జనవరి 12 :**
సోమవారం రోజున భువనగిరి పట్టణం లోని స్థానికపీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భహుమతుల ప్రధానోత్సవం నవభారత్ యూత్ అసోసియేషన్ మేరా యువభారత్ సంయుక్తంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపల్ చంద్ర మౌళి , యూత్ అధ్యక్షుడు సరకడ కరుణ్ బహుమతులు అందజేశారు కబడ్డీ ప్రథమ బహుమతి అరవింద్, ద్వితీయ బహుమతి శ్రీకర్, తగ్గ ఫర్ ప్రథమ ద్వితీయ సాత్విక, ప్రణవి , రన్నింగ్ రాహుల్, ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.

## అమీన్పూర్ మున్సిపాలిటీ, మాధవపురి హిల్స్ కాలనీలో మహిళల సృజనాత్మకతకు అద్దం పట్టిన సంక్రాంతి ముగ్గుల పోటీలు





**అమీన్పూర్ వెలుతురు జనవరి 12:**
మాధవపురి హిల్స్ కాలనీలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఐటీ ఇన్‌చార్జ్, మాజీ కౌన్సిలర్ మాధురి ఆనంద్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా సాగాయి. మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం కాలనీలో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు శాసనమండలి సభ్యులు అంజి రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, మాజీ కౌన్సిలర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగల సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ముగ్గుల పోటీలు మహిళలలోని సృజనాత్మకతను వెలికి తీయడమే కాకుండా మన సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు చేరవేస్తాయని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, సమాజ నిర్మాణంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి గారు మాట్లాడుతూ, మహిళలు కుటుంబ బాధ్యతలు, ఉద్యోగాలు, ఇతర పనులతో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సమయం కేటాయించి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ







పోటీల్లో పాల్గొన్న మహిళలందరూ గెలిచిన వారేనని, ప్రతి ఒక్కరి ప్రతిభ ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. మాజీ కౌన్సిలర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, ఎంతో ఓపికతో, శ్రద్ధతో వేసిన ముగ్గులు జడ్జీలకే సవాలుగా నిలిచాయని అన్నారు. ప్రతి ముగ్గు ఒక కళాఖండంలా ఉందని ప్రశంసించారు. మహిళలు మంచి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సమాజానికి శుభ సూచకమని పేర్కొంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకురాలు మాధురి ఆనంద్ మాట్లాడుతూ, ప్రజలంతా మమేకమై ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ముగ్గులు మన సాంస్కృతిక వారసత్వ సంపదని, ఇది తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని తెలిపారు. ఈ తరం యువత, మహిళలు కూడా ఈ సంప్రదాయాలను కొనసాగిస్తూ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళలను ప్రోత్సహించే ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో కాలనీలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శిం చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శిరీష, గంటి





ప్రవీణ్, ముంద్రాతి శిరీష, కొండ సౌజన్య, సత్య, శ్వేత, జానకి, సునీత, సౌజన్య, హరిణి, ఝాన్సీ, శిల్ప, హారిక, నాగేంద్ర, శ్రీనివాస్ దొడ్ల, కృష్ణ, కొండ శ్రీధర్, రాజేష్, అడబాల వెంకటేశ్వర రావు, సందీప్, సోనాలి కంది, రమేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు






**హయత్ నగర్ వెలుతురు జనవరి 12:**
ఘనంగా సంక్రాంతి పండగ వేడుకలు లను హయత్‌నగర్ నారాయణ పాఠశాల ఈ ఛాంప్స్ లో సంక్రాంతి పండగ ఘనంగా జరుపుకున్నారు, ప్రత్యేకంగా ఈ ఛాంప్స్ విభాగంలో నిర్వహించిన టీచర్స్ ట్రేనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగిరెద్దులు, బసవన్నలు, రథం ముగ్గులు రంగవల్లులు, సాంప్రదాయ నృత్యాలు, పంతంగి పోటీలు, హరిదాసు వేషదారణలు, బోగి మంటలు, విద్యార్థులు ఉపాధ్యాయులు అట్టహాసంగా పాల్గోని శోభాయమానంగా ప్రాంగణం పల్లెటూరి వాతవరణంగా తలపించింది. సంక్రాంతి పండగ అంగరంగవైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జి.ఎం గోపాల్ రెడ్డి, ఎ.జి.యం రవీంధ్రబాబు, ఆర్ అండ్ డి మహేశ్వరి, వివిధ శాఖల జోన్ , కో. ఆరినేటర్స్ దివ్య, భవాని, గాయత్రీ మరియు ప్రిన్సిపాల్స్ వైస్ ప్రిన్సిపాల్స్, హెచ్ఒడీ లు తదితర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 12 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పట్టణ శివారులోని కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలాంటివని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 173 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:** వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆలోచనలు, ఆదర్శాలు యువతకు మార్గదర్శకమని అన్నారు. యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని, ఆయన బోధనలు ప్రపంచ దేశాలకు భారతదేశ గౌరవాన్ని చాటినవని పేర్కొన్నారు. యువత స్వామి వివేకానందుని అడుగుజాడల్లో నడిచినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకులు చంద్రకాంతరావు, సంజీవరెడ్డి, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, జి. ప్రసాద్, మల్లయ్య, విద్య, కల్పన, ఏకాంత గౌడ్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పిజెఆర్ సేవలు చిరస్మరణీయం - ఎమ్మెల్యే గాంధీ...



**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత పి జనార్దన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం పిజెఆర్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ అస్బెస్టస్ కాలనీ పాపిరెడ్డి నగర్ 13,14 రోడ్, బ్లాక్.. సి లోని పీజేఆర్ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ కేకును కట్ చేసి పిజిఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయినేని చంద్రకాంత్ రావు, ఏకాంత్ గౌడ్ , పాపి రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి , అస్బెస్టార్స్ కాలనీ అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్ తో పాటుగా జిల్లా గణేష్, పీజేఆర్ అభిమానులు, నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసిన నాగార్జున నగర్ కాలనీ కమిటీ



**కాప్రా, జనవరి 12 వెలుతురు:** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను నాగార్జున నగర్ కాలనీ కమిటీ సభ్యులు సోమవారం ఉదయం శామీర్పేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశానికి కాలనీ కమిటీ అధ్యక్షుడు యావపురం రవి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నాగార్జున నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కాలనీలో 1.5 కిలోమీటర్ల మేర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం, 2 కిలోమీటర్ల సీసీ రోడ్ల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, నాగార్జున నగర్ కాలనీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీ ఈటెల రాజేందర్‌కు అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీ, కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి మొగిలి కరుణాకర్ రెడ్డి, కోశాధికారి బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సహాయ కోశాధికారి సాయి వివేక్, సంయుక్త కార్యదర్శి మేడిపల్లి శ్రీశైలం, ఎస్. నాగరాజు గౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శి ఎం.డి. జహంగీర్ పాషతో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఖిజర్ యఫ్పై గోల్డ్ కప్-4లో హోరాహోరీ పోరులు

**- సెమీ ఫైనల్స్‌కు డాలి సీసీ, జోహార్ఫా శేకపూర్ సీసీ...**





**జహీరాబాద్ వెలుతురు జనవరి 12:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానం సోమవారం క్రికెట్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఖిజర్ యఫ్పై గోల్డ్ కప్--4 క్రికెట్ టోర్నీలో భాగంగా జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శక్తివంతమైన జట్ల మధ్య జరిగిన పోరులు చివరి ఓవర్ల వరకు ఆసక్తిని నిలబెట్టాయి. ఈ మ్యాచ్‌లకు మండల తహసీల్దార్ పి. దశరథ్, ఎంపీడీఓ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఖిజర్ యఫ్పై గోల్డ్ కప్ ద్వారా ఐపీఎల్, రంజి, జోనల్, రాష్ట్ర స్థాయి క్రికెటర్లను జహీరాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి పట్టణానికి తీసుకువచ్చి యువతతో ఆడించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ టోర్నీ స్థానిక యువతలో క్రికెట్‌పై మక్కువ పెంచడంతో పాటు జహీరాబాద్ పేరును దేశవ్యాప్తంగా చాటిచెబుతుందని ప్రశంసించారు. విజేతకు రూ.7 లక్షలు, రన్నర్‌కు రూ.4 లక్షల బహుమతులతో టోర్నీ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

***సెమీ ఫైనల్ కు చేరిన డాలి సీసీ నాగర్ కర్నూల్ :***

మూడో క్వార్టర్ ఫైనల్‌లో డాలి క్రికెట్ క్లబ్ (నాగర్ కర్నూల్) టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 181 పరుగులు చేసి ఆలౌటైంది. లక్ష్య ఛేదనకు దిగిన రాయల్ కార్స్ సీసీ (మాచిరెడ్డి పల్లి) జట్టు పోరాటం చేసినప్పటికీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 137 పరుగులకే పరిమితమైంది. దీంతో డాలి సీసీ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సెమీ ఫైనల్‌కు చేరింది. కీలక ఇన్నింగ్స్‌లో 77 పరుగులు చేసిన రాహుల్ బుద్ధికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

***సెమీ ఫైనల్ కు చేరిన జోహార్ఫా శేకపూర్ సీసీ :***

నాల్గవ క్వార్టర్ ఫైనల్‌లో జోహార్ఫా శేకపూర్ సీసీ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 20 ఓవర్లలో 199 పరుగులు చేసి బలమైన లక్ష్యాన్ని నిలిపింది. 200 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కాశ్మీర్ సీసీ జట్టు శేకపూర్ బౌలర్ల కట్టుదిట్టమైన దాడికి తట్టుకోలేక 149 పరుగులకే ఆలౌటైంది. దీంతో జోహార్ఫా శేకపూర్ సీసీ 50 పరుగుల తేడాతో విజయం సాధించి సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన అశోక్ సింగ్‌కు తహసీల్దార్, ఎంపీడీఓ చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రోఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మీడియా ఇంచార్జ్ మహేబూబ్ అలీ, అదం యఫ్పై, అబుద్ యఫ్పై, తహ యఫ్పై, నిర్వాహకులు మాక్సుద్ అలీ, మొహమ్మద్ అలీ, రాంచరణ్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్ధిఖీ, తయ్యబ్ అలీ, జయచంద్ రాథోడ్, విజయ్ రాథోడ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని మ్యాచ్‌లను ఆస్వాదించారు.

# వార్డు అభివృద్ధికి పెద్దపీట - ప్రజా సమస్యలే నా అజెండా

**- 24 గంటల వైద్య సేవల కోసం ప్రత్యేక పీహెచ్‌సీ ఏర్పాటు చేస్తా...**

**- కాంగ్రెస్ యువనాయకులు ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్...**





**జహీరాబాద్ వెలుతురు జనవరి 12:** త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాలనీ వాసులు తనకు 21వ వార్డు కౌన్సిలర్‌గా అవకాశం కల్పిస్తే, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్ తెలిపారు. కాలనీ ప్రజల సమస్యలపై అవగాహనతో, సేవాభావంతో రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఆయన స్పష్టం చేశారు.

**వైద్య సేవల లేమితో ప్రజలు ఇబ్బందులు:**

గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ ప్రజలు సరైన వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్ పేర్కొన్నారు. ఈ సమస్యను తాను స్వయంగా గమనించినట్లు చెప్పారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు అత్యవసర సమయంలో ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**కాలనీ వాసులకు ఉచితంగా 24 గంటల వైద్య సహాయం:**

కాలనీ ప్రజల ఆరోగ్య భద్రతే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందుకే కాలనీలో ప్రత్యేకంగా ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, 24 గంటల పాటు ఉచిత వైద్య సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజల్లో ఎవ్వరూ కూడా వైద్య సేవలు లేక ఇబ్బంది పడకూడదన్నదే తన ఆశయమన్నారు.

**రోడ్లు, మురికి కాలువలు దయనీయ స్థితిలో ఉన్నాయి:**

గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం కాలనీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. దీనికి నిదర్శనంగా కాలనీలోని రోడ్లు, మురికి కాలువలు అధ్వానమైన స్థితిలో ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపై ప్రవహించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తా:**

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని గుర్తు చేశారు. పార్టీ అధిష్టానం తనకు కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తే, ప్రభుత్వ సహకారంతో వార్డు అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తానని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు.

**ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధికి కట్టుబడి ఉంటా:**

కాలనీ వాసులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు తనను ఆశీర్వదిస్తే అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను నిజాయితీగా అమలు చేస్తానని ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్ తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా పనులతోనే తనను ప్రజలకు నిరూపించుకుంటానని ఆయన అన్నారు.

## కుషాయిగూడలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు




**కాప్రా, జనవరి 12 వెలుతురు:** జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశ కీర్తి పతాకాన్ని విశ్వవ్యాప్తంగా ఎగురవేసిన మహనీయుడు స్వామి వివేకానంద జయంతి వేడుకలను కుషాయిగూడ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు .కుషాయిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత నడవాలని పిలుపునిచ్చారు. “బలమే జీవనం, బలహీనతే మరణం” అనే స్వామీజీ సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. అలాగే “హిందువునని గర్వించు -- హిందువుగా జీవించు” అనే స్వామీజీ నినాదాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ గౌడ్, డి. నాదం, ఉప్పల్ అసెంబ్లీ మీడియా కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, ఆర్. వెంకటేశ్వర్లు, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, లక్ష్మీనారాయణ, అశోక్, గణేష్ గౌడ్, బ్రహ్మచారి, దయానంద్, బోల శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, హరినాయక్, సహదేవ్ గౌడ్, శ్రీకాంత్, భరత్, శ్రీశైలం, విద్యాసాగర్, రత్నపురం వెంకటేష్, వి. రాంబాబు, బండారి అనిల్, కిరణ్, మహిళా నాయకురాళ్లు చంద్రకళ, కళావతి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు స్వామీజీ బోధనలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వేడుకలకు ఘనత చేకూర్చారు.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి వెలుతురు జనవరి 12:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 90 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి ఆయా దరఖాస్తులు అధికారులకు ఇస్తూ పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ మదన్ మోహన్, సీఈఓ చందర్, ఆర్ డి ఓ వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా హెల్త్ క్యాంప్, అన్నదాన కార్యక్రమం

**- కూకట్ పల్లి కైతలాపూర్‌లో ఘనంగా స్వామి వివేకానంద, పిజెఆర్ జయంతి వేడుకలు**



**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:** కైతలాపూర్ సేవాలాల్ కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసుంధర హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు, స్వామి వివేకానంద జయంతి, స్వర్గీయ పిజెఆర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ రోషిని జస్వాల్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రియాంక గాంధీ సేవాభావాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే స్వామి వివేకానంద యువతకు మార్గదర్శకుడని, పిజెఆర్ ప్రజాసేవలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కుకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ చంద్రిక, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్ వేణు, కర్క పెంటయ్య, ప్రతాప్ రెడ్డి, తూము వినయ్, శేఖర్ గౌడ్, కృష్ణా రాజ్‌పుత్, సేవాలాల్ తాండ అధ్యక్షులు శంకర్, కృష్ణ, కిషన్, భరత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సలీం తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుకు గడువివ్వకుండానే కూల్చివేతలా?

**- మున్సిపల్ అధికారుల తీరుపై బాధితుడి ఆగ్రహం**

**- ఎమ్మెల్యే ఒత్తిడితోనే చర్యలని ఆరోపణ**




**కాప్రా, జనవరి వెలుతురు:** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయికృష్ణ కాలనీలో మున్సిపల్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారని బాధితుడు భిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారమే నిర్మాణం చేపడుతుండగా, ఎలాంటి గడువు ఇవ్వకుండా తన కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారని ఆరోపించారు. సాయికృష్ణ కాలనీలోని ప్లాట్ నంబర్ 104/1లో తాను చట్టబద్ధంగా నిర్మాణం చేపడుతుంటే అధికారులు అన్యాయంగా వ్యవహరించారని భిక్షపతి తెలిపారు. 2006లో జీపీ లేఅవుట్‌లో ఈ ప్లాట్‌ను కొనుగోలు చేసినట్లు, అనంతరం ఎల్ఆర్ఎస్ కూడా పూర్తి చేసుకున్నట్లు వెల్లడించారు. ఇంటి నిర్మాణానికి అనుమతి కోరుతూ సంబంధిత అధికారులకు దరఖాస్తు కూడా చేసుకున్నామని తెలిపారు. ఈ నెల 1వ తేదీన నోటీసులు ఇచ్చిన అధికారులు వాటిని గోడకు అతికించారని, తాను వాటికి సమాధానం ఇచ్చేలోపే ఈ నెల 7న అకస్మాత్తుగా వచ్చి కూల్చివేతలు చేపట్టారని ఆయన వాపోయారు. అన్ని చట్టపరమైన పత్రాలు ఉన్నా అక్రమమంటూ చర్యలు చేపట్టడం అన్యాయమని పేర్కొన్నారు. కాలనీ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, కేవలం తన ప్లాట్‌పైనే ఎందుకు ప్రతాపం చూపుతున్నారని భిక్షపతి ప్రశ్నించారు. ఈ విషయమై టీపీఎస్ తుజ్జాసింగ్‌ను వివరణ కోరగా, కాలనీ మాజీ అధ్యక్షుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే నుంచి ఒత్తిడి రావడంతోనే కూల్చివేతలు చేపట్టినట్లు ఆయన స్వయంగా చెప్పారని బాధితుడు ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్లతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన భిక్షపతి, న్యాయబద్ధంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ఎల్ఆర్ఎస్ క్లియర్ అయిన తన ప్లాట్‌లో కూల్చివేతలు చేపట్టడంపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు..





**కరీంనగర్ వెలుతురు జనవరి 12:**
స్వామి వివేకా నంద 164 వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున అఖిలభారతీయ గ్రాహక పంచాయతీ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ లోనీ గ్రంధాలయం, సీనియర్ సిటిజన్ కార్యాలయాల ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వామి పటానికి అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ అధ్యక్షులు నలువాల రాజేందర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వివేకానంద స్వామి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా వక్తలు స్వామి వివేకానంద బోధనల ఆశయాల గురించి మాట్లాడారు. 7 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్ , బిఈడికళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సుదర్శన్ రామచంద్రమిషన్ ధ్యాన శిక్షకుడు మాస్టర్ రామకృష్ణ రెడ్డి , యువనేత ఉదయ్ లు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి నిచ్చే స్వామి వివేకానంద వారి సందేశాలను యువత గ్రహించి వారి ఆశయాల కు అనుగుణంగా ప్రవర్తనలను అలవర్చుకోవాలని యువతకు పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్, నల్ల సుదర్శన్, సీనియర్ సిటిజన్ కమిటీ అధ్యక్షులు చందా సుధాకర్ , వివేకానంద యూత్ సభ్యులు స్పందన్ సంజీవ్, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మీనారాయణ,గూడెల్లి రాజకుమార్ తోట సాగర్, తోట సతీష్ అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ ఉపాధ్యక్షులు గంద్ర సత్యనారాయణ రావు , సెక్రటరీ సురభి శ్రీధర్, జిల్లా కార్య నిర్వాహకుడు నాగమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు కనీస వసతులను కల్పించడమే లక్ష్యంగా పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 12:**






ప్రజలకు కనీస వసతులను కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. స్థానిక న్యూ హౌజింగ్ బోర్డు లోని 170 సర్వే నెంబర్ లో పలు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేశారు. ముందుగా కాలనీ కి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.... వాటి పరిష్కారనికి తగు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. . ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.... సర్వే నంబర్ 170 కాలనీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, ఇప్పటికే కోటి యాభై లక్షల రూపాయలు వెచ్చించి బీటీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణాలను పూర్తి చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, ఆదినాథ్, ఆకుల ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

**- డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ**



**హైదరాబాద్,జనవరి 12( వెలుతురు):**
సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి వెలుతురు జనవరి 12:**
సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ , మున్సిపాలిటీల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, టర్, ంర్, ంశీ లకు శిక్షణ, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసి, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డి ఈ ఓ రాజు .ఆర్ డి ఓ వీణ,తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే సముద్రాల వీరభద్రుడు.....!

**- మూడు శతాబ్దాలుగా భక్తుల విశ్వాశాలను చూరగొంటున్న ఆలయ క్షేత్రం..**
**- పాలకుల ఆదరణ లేక అభివృద్ధికి ఆమడ దూరం..**
**- నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం.**


కళ్యాణ మండపం




ఉత్సవ మూర్తులు

పరమ శివుణ్ణి అవమానించడం కోసం దక్ష మహారాజు యజ్ఞం చేస్తుండగా ఆహ్వానం లేకుండా విచ్చేసిన పార్వతీ దేవిని తండ్రి ఐన దక్షుడు ఘోర అవమానం చేయడం తో యజ్ఞ వేదిక పై పార్వతీ దేవి దేహత్యాగం చేయడం తో, విషయం తెలుసుకున్న పరమశివుడు ఉగ్రరూపం నుండి ఉద్భవించిన వీరభద్రుడు జటాజూట దారియై భద్రకాళీ సమేతుడై దక్షయజ్ఞాన్ని నాశనం చేసి శివుని ఆగ్రహావేశాలను తగ్గించిన విధేయుడు పౌరాణిక వీరుడు... అందుకే శైవ క్షేత్రాలకు క్షేత్రపాలకుడుగా ఉంటూ పూజాలందుకుంటూ ఉంటాడని ప్రతీథి.. ఇదీ వీరభద్రుని చరిత్ర...

**కరీంనగర్ వెలుతురు జనవరి 12:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుతం సిద్ధిపేట జిల్లా కోహెడ మండలంలో ని గ్రామం సముద్రాల లో సుమారు 300 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పురాతన ఆలయం ఉందనేది చాలా మంది భక్తులకు తెలియక పోవడం లో అతిశయోశక్తి లేకపోలేదు... కోహెడ మండల కేంద్రం నుండి 10 కి.మీ దూరంలో ఉన్నటువంటి సముద్రాల లో స్వయంభూగా ప్రతిష్ఠించబడిన శ్రీ భద్రకాళీ సహిత వీరభద్ర స్వామి ని దర్శించుకొన్న భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే వీరభద్రునిగా పూజలందుకుంటున్నాడు... ప్రమథ గణాలకు అధిపతి. శివుని ఉగ్రస్వరూపం.... ఇతనినే వీరభద్ర,వీరబతిర, వీరబతిరన్ అనే పేర్లతో కొలుస్తారు...

### స్వామి వారు వెలసిన నేపథ్యం...

పూర్వం సముద్రాల గ్రామాన్ని దొంతి దొరసాని పాలించినట్లుగా పెద్దలు చెబుతున్నారు.ఆనాటి కాలంలో దుద్దెడ వాస్తవ్యులైన బలిజ రాజప్ప అను వ్యక్తి తన కుటుంబీకులతో కలిసి ఆరోజుల్లో ముల్కనూర్ ప్రాంతం లో సంత జరుగుతున్నటువంటి ప్రాంతంలో పాల్గొని తిరిగి వస్తున్న క్రమంలో చీకటికావడం తో నదీ ప్రవాహక ప్రాంతం లో గ్రామ శివారు లో నిద్రించిన సమయంలో వీరభద్రుడు కలలో కన్పించి కొంత దూరం లో భూమిలో తనతో పాటుగా భద్రకాళీ శిలామూర్తులను వెలికి తీయించి, మోసుకెళ్లే ముందు బరువుగా అనిపించిన చోట ప్రతిష్ఠించమని ఆజ్ఞాపించిన మాటలు విన్నటువంటి రాజప్ప వేకువజామున చెప్పిన తవ్వించి చూడగానే కలలో చెప్పినట్లుగానే శ్రీ భద్రకాళీ సహిత వీరభద్రుని మూర్తులను కనుగొన్నారు.. అట్టి మూర్తులను మోసుకెళ్లే క్రమంలో బరువెక్కినట్లుగా అనిపించిన చోట ఒక మారేడు వృక్షం వద్ద దేవతా మూర్తులను ఉంచి తాటి కమ్మతో కప్పి నీటితో కడిగిన తర్వాత గ్రామ పాలకురాలైన దొంతి దొరసాని కి విషయం తెలియజెప్పడంతో, ఆలయ నిర్మాణం కోసం ఎకరం భూమిని మరియు 3 ఎకరాల మాగాణి ని ఇచ్చినట్లుగా గ్రామం లోని పెద్దలు చెబుతున్నారు... ఇట్టి ఆలయానికి బలిజ రాజప్ప వంశస్తులే పూజలు నిర్వహించారని చివరి వంశస్తులైన బలిజ లింగప్ప 10 ఏళ్ల క్రితం కాలం చేయడం తో జంగమయ్యగారు, శాంతయ్యగారు వారి చిన్న నాటి నుండి పూజలు లింగప్ప తో కలిసి, అదే ఆనవాయితీ గా పూజలు నిర్వహిస్తున్నారని,నిత్యార్చన పూజలను గుమ్మడివెల్లి రాజేందర్ చేస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.300 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయ నిర్మాణం లో 15 ఏళ్ల క్రితం గ్రామస్తులు పునఃప్రతిష్ట చేసినట్లు పెద్దలు చెబుతున్నారు... స్వామి వారి ప్రకారానికి పక్కనే ఉన్నటువంటి మారేడు చెట్టు, ఆలయానికి ఎదురుగా రాతి తో నిర్మించిన ఏక శిలా ధ్వజ స్థంభం ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నటువంటి చరిత్రకు ఆనవాళ్లు...

### 300 ఏళ్లుగా భక్తుల విశ్వాసం...

ఇక్కడ కళ్యాణం జరిగిన తర్వాతే కొత్తకొండ స్వామి వారికి తలంబ్రాలు పంపించేవారని పెద్దలు చెబుతున్నారు..ఆలయ అభివృద్ధి కి ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం కాలక్రమేణా ఆనవాయితీ లు మారిపోతున్నాయి.. ప్రతీ ఏటా సంక్రాంతి కి ముందుగా జరిగే 3 రోజుల ఉత్సవాల్లో భాగంగా భక్తులు స్వామి వారికి కోరమీసాల ను, గుమ్మడి కాయలను భక్తితో అందించి మొక్కులు చెల్లించుకుంటారు.సంతాన భాగ్యం కోసం మారేడు చెట్టు కు పూజలు నిర్వహిస్తారు. మతిస్థిమితం కోల్పోయిన వారు రోజులపాటు స్వామి వారి ఆలయ పరిసరాల్లో నిద్రలు చేస్తే నయం అవుతుందని ప్రగాఢమైన విశ్వాసం...

### ఆదరణ లేదు అభివృద్ధి లేదు...

ఇంతటి చరిత్ర కలిగిన వీరభద్రుని ఆలయం అభివృద్ధి కి నోచుకోక ఆదరణ కోల్పోతుందని స్థానికులు వాపోతున్నారు. ప్రతీ ఏటా జరిగే జాతర ఉత్సవాలకు సంబందించిన విషయాల్లో స్థానిక పాలకవర్గం ఒక కమిటీ ని ఏర్పాటు చేసి అట్టి కమిటీ ద్వారా ఉత్సవాలను నిర్వహించే విదంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది..గత ప్రభుత్వ పాలనలో అప్పటి ఎమ్మెల్యే సతీష్ బాబు సహకారం తో ఆలయం చుట్టూ సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయించడం జరిగిందని,ఆలయ పరిసరాల్లో కల్యాణ మండపం కోసం మొదటిసారి కరీంనగర్ ఎంపీ గా గెలిచిన బండి సంజయ్ కు విన్నవించగా రూ.5 లక్షలు మంజూరు చేయగా అట్టి నిర్మాణం పూర్తయిందని కరీంనగర్ ఎంపీ, ప్రస్తుత కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కమిటీ చైర్మన్ వంగర ముకుందరెడ్డి తెలిపారు. రాజకీయాలకతీతంగా భక్తుల విశ్వాసాలకు నమ్మకం కలిగించే విదంగా పూరాతమైన ఆలయం విశిష్టతను కాపాడుకునే విధంగా ఆలయ అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చేలా దేవాదాయ శాఖ మంత్రి ద్వారా నిధులు మంజూరు చేయించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలని కోరుతున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు.

### ఉత్సవాల సమయ సారిణి..

13 న ఉదయం 6:00 గం.లకు దృష్టికుంభ బలిహరణ, 8:00 గం.లకు పుణ్యవచనం, 8:30 రుత్విక్ వర్ణం, 9:00 రుద్ర హెూమం, ఉదయం 11:45 గం.లకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామివారికి అభిషేకం. 14 న ఉదయం 10:45 గం.లకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణం, మధ్యాహ్నం 1 :00 సుంకుబట్టుట, 1:15 గం.లకు అన్నప్రసాదవితరణ కార్యక్రమం,2:00 గం.ల నుండి భద్రకాళీ పూజ,వాహన పూజ, బండ్లు తిరుగుట కార్యక్రమాలు. రాత్రి 7:00 గం.లకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి ఊరేగింపు, 8:00 గం.లకు భజన. 15 న ఉదయం 5:15 గం.ల నుండి అగ్ని గుండాలు తొక్కుట, 8 :15 నుండి వీరభద్రుని గెలుపు పూజ,8:00 గం.లకు తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని కమిటీ చైర్మన్ పేర్కొన్నారు.

# ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!

**- ఏదులాపురంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు'**
**- తండోపతండాలుగా తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు**
**- సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు**
**- విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి**
**- వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదా.. ప్రత్యేక నగదు పురస్కారం**





**ఏదులాపురం వెలుతురు జనవరి 12:**
తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.

### అబ్బురపరిచిన సృజనాత్మకత

మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### విజేతలకు 'నగదు' కానుకలు

పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మీప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్ల దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు.







## పక్కాగా పనిదినాలు..కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికిచెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- పాక్, బంగ్లాల్లో హిందూమహిళలను ప్రధానిని చేయమంటారా
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్



**హైదరాబాద్,జనవరి 12 :**
వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

- పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లియర్
- అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ



**హైదరాబాద్,జనవరి 12( వెలుతురు):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్్ ÷ల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు.బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షిణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన నర్సంపేట కాంగ్రెస్ నేత

**హైదరాబాద్,జనవరి 12( వెలుతురు):**
నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న తక్కలపల్లి రవీందర్ రావు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. రవీందర్ రావు పదేళ్లుగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్‌గా, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో ఆయన రెండుసార్లు ఎంపీపీగా , సింగిల్ విండో చైర్మన్‌గా పనిచేసి నియోజకవర్గంలో మంచి పట్టు సాధించారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు , మోసపూరిత వైఖరిని నిరసిస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ చేరిక నర్సంపేట నియోజకవర్గ రాజకీయాల్లో, ముఖ్యంగా నర్సంపేట మున్సిపాలిటీ , ఖానాపురం మండలాల్లో బీఆర్ఎస్ పార్టీకి కొండంత అండగా నిలుస్తుందని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉన్న రవీందర్ రావు పార్టీలోకి రావడం శుభపరిణామమని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత పటిష్టం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## "స్మార్ట్ ఫోన్ కాదొౌస్మార్ట్ మనస్సును తయారు చేసుకోండి!

- "వైఫై కాదొౌ విల్ పవర్ పెంచుకోండి!"
- మీలోని బలహీనతలను విడిచిపెట్టండి
- భయాన్ని మనసులోకి రానీయకండి
- స్వామి వివేకానందుడి స్ఫూర్తితో దేశం కోసం పనిచేయండి
- జాతీయ యువజన దినోత్సవంలో యువతకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు
- కేంద్ర మంత్రి చేతుల మీదుగా పలువురికి స్పోర్ట్స్ కిట్స్ అందజేత







**కరీంనగర్ వెలుతురు జనవరి 12:**
"మీరంతా "స్మార్ట్ ఫోన్ కే పరిమితం కావొద్దు. స్మార్ట్ మనస్సును తయారు చేసుకోండి!" "వైఫై కాదొౌ విల్ పవర్ పెంచుకోండి! ప్రశ్నించే ధైర్యాన్ని నింపుకోండి ...అన్యాయం జరిగితే ఎదిరించే శక్తి పెంచుకోండి. మీ కోసం, మీ కుటుంబం కోసం కాకుండా దేశం కోసం పనిచేయాలి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ యువతకు పిలుపునిచ్చారు. భారత దేశ ఖ్యాతిని ఖండాంతారాలు దాటించడమే కాకుండా భారతీయ సమాజాన్ని జాగృతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని, నిరాశలో ఉన్న యువతను తట్టి లేపేందుకు ఆయన చెప్పే మాటలు యువతకు తారక మంత్రంగా పనిచేస్తాయని అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కళాభారతిలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా యువజన అధికారి రాంబాబు, జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా పలువురికి 'స్పోర్ట్స్ కిట్ల అందజేశారు. అంతకుముందు బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.... భారత దేశ ఖ్యాతిని ఖండాంతారాలు దాటించిన వ్యక్తి. భారతీయ సమాజాన్ని జాగృతం చెయ్యడమే కాకుండా యోగ, వేదాంత శాస్త్రాలను ప్రపంచ వ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద. నిరాశలో ఉన్న యువతను తట్టి లేపేందుకు ఆయన చెప్పే మాటలు మనకు ఎప్పటికీ తారక మంత్రంగా పనిచేస్తాయి. "నీ వెనుకాల ఏముంది.. ముందేముంది అనేది నీకు అనవసరం. నీలో ఏముంది అనేది ముఖ్యం. మందలో ఒకరిగా ఉండొద్దు. వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించండి." అంటూ స్వామి వివేకాంద చెప్పిన మాటలు యువతలో ప్రత్యేకతను వెలికి తీసేందుకు పనికొస్తాయి. "ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పమున్న యువతను 100 మందిని ఇవ్వండి. ఈ దేశ తలరాతనే మార్చేస్తానంటూ స్వామి వివేకానంద చెప్పిన మాటలను చూస్తే... భారతీయ యువత శక్తి సామర్థ్యాల మీద ఆయనకు ఎంత గట్టి నమ్మకం ఉందో అర్థం చేసుకోవాలి. కానీ ఈ రోజు యువత పరిస్థితి బాధాకరం...చేతిలో మొబైల్, ఇంటర్నెట్, ఆన్ లైన్ గేమ్స్... మద్యం, డ్రగ్స్ కు బానిసలవుతున్నారు. విదేశాలన్నీ భారత్ ను ఫాలో అవుతుంటే... మనం మాత్రం మోడరన్ కల్చర్ పేరుతో విదేశీ కల్చర్ ను అలవాటు చేసుకుంటున్నం.. మీరంతా "స్మార్ట్ ఫోన్ కాదొౌస్మార్ట్ మనస్సును తయారు చేసుకోండి!" "వైఫై కాదొౌ విల్ పవర్ పెంచుకోండి!" మీలో ప్రశ్నించే ధైర్యాన్ని నింపుకోండి ...అన్యాయం జరిగితే ఎదిరించే శక్తి పెంచుకోండి. నీ కోసం కాదొౌదేశం కోసం బతికే ఆలోచనను మనసునిండా నింపుకోండి. ఎందుకంటే "ఈ దేశానికి బలహీనులు కాదొౌబలవంతులు కావాలి!" చరిత్ర సృష్టించే వారిగా మారండి. తల్లి భారత మాత అత్యున్నతమైన సింహాసనం మీద కూర్చుని ఉన్న దృశ్యాన్ని నేను ప్రత్యక్షంగా చూశానని 1897లోనే స్వామి వివేకానంద చెప్పారంటే ఆయనలో ఎంతటి అద్భుతమైన విజన్ ఉందో అర్థం చేసుకోవచ్చు. స్వామిజీ కన్న కలలను నేడు "వికసిత్ భారత్-2047" విజన్ డాక్యుమెంట్ రూపంలో భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టేందుకు ప్రధాని మోదీజీ అహర్నిశలు క్రుషి చేస్తున్నారు. ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 4వ స్థానంలో నిలిపారు. 25 కోట్ల మందిని పేదరికం నుండి గట్టెక్కించారు. యువత అభివ్రుద్ధి, సంక్షేమం, క్రీడల కోసం మోదీజీ ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టారు. యూపీఏ పాలనలో క్రీడా బడ్జెట్ 1640 కోట్లు మాత్రమే...మోదీ పాలనలో నేడు క్రీడల కోసం 3,794 కోట్ల రూపాయలు కేటాయించారు. మోదీ ప్రత్యేక ద్రుష్టి పెట్టడంవల్లే ఒలింపిక్స్, కామన్ వెల్త్, ఏసియన్ గేమ్స్ లో అనేక పతకాలను సాధించగలిగాం ఉద్యోగాల విషయానికొస్తే ఒక్క ఏడాదిలోనే 10 లక్షల మందికి అవినీతి, పైరవీలకు ఆస్కారం లేకుండా మెరిట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా పేరుతో యువతను పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా, ఐటీ యజమానులుగా తీర్చిదిద్దుతున్నారు. గత 10 ఏళ్లలో స్టార్టప్ ఇండియా ద్వారా 1 లక్షా 59 వేల 157 మంది సొంతంగా స్టార్టప్ లు స్థాపిస్తామని కేంద్రం వద్ద దరఖాస్తు చేసుకోవడమే కాకుండా ఇప్పటి వరకు 10 లక్షల మందికిపైగా ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (ౖపీఖవ్) ద్వారా గత పదేళ్లలో 1 కోటి 70 లక్షల మందికి స్కిల్ డెవలెప్ మెంట్ కోర్సుల్లో శిక్షణనందించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చదువులోనే కాదు క్రీడల్లోనూ సత్తా చాటేందుకు ప్రయత్నించండి. భవిష్యత్తుపై ఒక లక్ష్యాన్ని ఎంచుకోని పనిచేయండి. దేశం కోసం నిలబడండి. ధర్మం కోసం పనిచేయండి. అన్యాయాన్ని ఎదురించండి. దేశాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి. డ్రగ్స్ పెడ్లర్స్ సమాచారం తెలిస్తే ప్రభుత్వానికి సమాచారమివ్వండి. దయచేసి మీలోని బలహీనతలను విడిచిపెట్టడండి. భయాన్ని మనసులోకి రానీయకండి. భారతీయుడిగా గర్వంగా నిలబడండి...అదే స్వామి వివేకానందుడికి మనం అందించే ఘనమైన నివాళి.

## కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ నుంచి బహుమతులు స్వీకరించనున్న వర్గల్ నవోదయ విద్యార్థినీ విద్యార్థులు



దాసి రాజేందర్ (ప్రిన్సిపల్)

**హైదరాబాద్ వెలుతురు 12 జనవరి:**
సిద్దిపేట్ జిల్లాలోని వర్గల్‌లో జవహర్ నవోదయ విద్యాలయకు చెందిన 8 మంది విద్యార్థినీవిద్యార్థులు ఈ నెల 15న న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో జరగనున్న కార్యక్రమంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చేతుల మీదుగా బహుమతులు అందుకోనున్నారు. ఈ విషయాన్ని విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్ తెలిపారు. 2025 ఫిబ్రవరిలో మహారాష్ట్ర లోని నాగపూర్ జిల్లా జవహర్ నవోదయ విద్యాలయలో 26వ జాతీయ యువ పార్లమెంట్ పోటీలో పాల్గొన్న సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శనను ఇచ్చినందుకు ఈ ఎనిమిది మంది విద్యార్థినీవిద్యార్థులనూ ఎంపిక చేశారని ప్రిన్సిపల్ తెలియజేశారు.

*విద్యార్థినీ విద్యార్థుల వివరాలు..*

కుమారి పి.వైష్ణవి- స్పీకర్, మాస్టర్ అభినవ్- ప్రతిపక్షనేత, కుమారి కె. వైశాలి- ఆర్థిక మంత్రి, మాస్టర్ బెన్హర్ పాల్- వ్యవసాయ శాఖ మంత్రి, మాస్టర్ రామ్ చరణ్- పర్యావరణ శాఖ మంత్రి, కుమారి పి. శ్రీమణి- ప్రతిపక్ష సభ్యురాలు, మాస్టర్ ఆదినాథ్- ప్రధానమంత్రి, కుమారి టి. నక్షత్ర ప్రతిపక్ష సభ్యురాలు. పోటీలో న్యాయనిర్ణేతలుగా మహారాష్ట్ర విధానమండలి సభ్యులు శ్రీ కృపాల్ తుమానే, నవోదయ విద్యాలయ సమితి పూణే ప్రాంతీయ కార్యాలయం సహాయ సంచాలకులు సంగీత, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీ ఎ.బి. ఆచార్య వ్యవహరించారు. వీరు విద్యార్థుల ప్రతిభను, అత్యుత్తమ ప్రదర్శనను అభినందించారు. బహుమతులు అందుకోవడానికి విద్యార్థులు ఈ నెల 13న నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు జి.ఎస్.ఆర్. భాస్కర్, ఇంగ్లిషు ఉపాధ్యాయురాలు సుసాన్ జాన్, ఇతర ఉపాధ్యాయుల నాయకత్వంలో న్యూఢిల్లీకి బయలుదేరుతున్నారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులను స్వీకరించనున్న విద్యార్థులను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు హృదయపూర్వకంగా అభినందించారు. ప్రాంతీయ స్థాయి పోటీలో పాల్గొన్నప్పుడే వీరి ప్రతిభను తాను గుర్తించాననీ, వీరు జాతీయ స్థాయిలో తప్పక అత్యుత్తమ ప్రదర్శనను ఇవ్వగలరని ఆనాడే తాను విశ్వసించాననీ ఆయన గుర్తుచేసుకున్నారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీవిద్యార్థులను నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్, విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ మోహన్ రాథోడ్, ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో పరిణతి చెందిన



గొప్ప రాజకీయవేత్తలుగా ఎదిగి, 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగస్తులు కావాలని వారంతా ఆకాంక్షించారు.

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన
- కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్




**న్యూఢిల్లీ,జనవరి12 వెలుతురు:**
పోలవరం - నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చునీ అభిప్రాయపడింది. అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# వరప్రసాద్ గారు... హిట్టు కొట్టేసినట్టే




ఏంది బాసూ సంగతీ అద్దిరిపోద్ది సంక్రాంతి.. ఏంది వెంకీ సంగతీ ఇరగ్గదీద్దాం సంక్రాంతీ' అంటూ థియేటర్స్ సంక్రాంతి విందు భోజనం వడ్డించడానికి వచ్చేశారు చిరు, వెంకీలు. సినిమా మొదలైన ఫస్ట్ సీన్ నుంచి శుభం కార్డు పడే వరకూ చిరంజీవి స్టైల్, స్వాగ్, ఎక్స్పీరియన్స్, లుక్స్ చూసి ఫ్యాన్స్ ఖచ్చితంగా ఒక 10 సార్లు అయినా బాస్ ఈజ్ బ్యాక్ అనుకొని ఉంటారు. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకూ ప్రతి ఫ్రేమ్‌లోనూ చిరంజీవే కనిపించేట్టుగా రావిపూడి రచించిన మెగా స్వేగ్ బుక్ అంటే 'మనం శంకరవరప్రసాద్ గారూ'.'భోళా శంకర్' లాంటి భారీ డిజాస్టర్ తర్వాత బాస్.. సంక్రాంతికి వస్తున్నాం లాంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి కలిసి చేసిన సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు'. నిజానికి మెగాస్టార్ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఇప్పటివరకూ ఆరు సినిమాలు పడ్డాయి. ఇందులో ఖైదీ నంబర్ 150, వాల్తేరు వీరయ్య సినిమాలు బాస్‌కి సక్సెస్ ఇచ్చాయి కానీ ఫ్యాన్స్‌కి మాత్రం ఆకలి తీర్చలేదు. మరి గతేడాది వెంకీకి కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ ఇచ్చిన అనిల్ రావిపూడి ఈ ఏడాది మెగాస్టార్‌కి కూడా అదే ఫీట్ రిపీట్ చేశారా? అలాంటి పక్కా పండగ బొమ్మ దింపారా లేదా అనేది రివ్యూలో చూద్దాం.ఏదైనా సినిమా హిట్ ఆర్ ఫ్లాప్ అని డిసైడ్ చేసే మెయిన్ పాయింట్లలో 'కథ, కథనం' రెండూ చాలా ముఖ్యమైనవి. అందులోనూ కథ సినిమాకి ఎప్పుడూ ప్రాణం. అయితే అనిల్ రావిపూడి సినిమాల్లో కథ, కథలో లాజిక్స్ కంటే స్క్రీన్‌ప్లే, అంతకుమించిన ఓ మ్యాజిక్ ఉంటుంది. ఇది ఆయన ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా నిజం. ఎందుకంటే ఇప్పటివరకూ ఆయన తీసిన ఏ సినిమా చూసినా కథలో పెద్దగా ఫ్రిక్షన్, మలుపులు అలాంటివేం ఉండవ్. కానీ ఆడియన్స్‌ని థియేటర్లకి రప్పించే మ్యాజిక్ మాత్రం ఖచ్చితంగా ఉంటుంది. ఇప్పుడు 'మన శంకరవరప్రసాద్ గారు'తో అదే రిపీట్ చేశారు అనిల్.ఈ సినిమా కథేంటి అంటే రెండే ముక్కల్లో చెప్పేయొచ్చు. నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్ అయిన శంకరవరప్రసాద్ (చిరంజీవి).. మోస్ట్ సక్సెస్‌ఫుల్ బిజినెస్ ఉమెన్ అయిన శశిరేఖ (నయనతార)ని తొలిచూపులోనే ఇష్టపడతాడు.. ఇక అదే ఇష్టం ఆమెకి కూడా కలగడంతో టపీటపీమని మూడు ముళ్లూ పడిపోతాయి. ఒక డ్యూయెట్ పడేలోపు ఇద్దరికీ ఇద్దరు పిల్లలు పుట్టేస్తారు. అయితే తన ఆస్తి, ఐశ్వర్యం అన్నీ వదిలేసి ప్రసాద్‌తో తన కూతురు వెళ్లిపోయిందనే కోపంతో శశిరేఖ తండ్రి జీవీకే (సచిన్ ఖేడేకర్) అల్లుడు-కూతుర్ని తన కుట్రలతో విడదీసి డైవర్స్ ఇప్పించేస్తాడు.అలా పిల్లలకి ఆరేళ్లపాటు దూరమైన మన ప్రసాద్.. వాళ్లకి ఎలా దగ్గరయ్యాడు.. తిరిగి తన శశిరేఖని ఎలా కలుసుకున్నాడు.. ఈ ఫ్యామిలీ కథ ఎలా సుఖాంతమైంది అనేదే మిగిలిన కథ. ఇక ఈ కథలో వెంకీ గౌడ (వెంకటేష్) పాత్ర ఏంటి..? శశిరేఖని, ఆమె పిల్లల్ని ఎవరు చంపాలనుకున్నారు? అనేది తెరపై చూడాల్సిందే.ఓవైపు కామెడీని మరోవైపు హీరోయిజాన్ని అవలీలగా మోస్తూ ఒకప్పుడు మనం చూసిన అదే మెగాస్టార్‌లా.. వింటేజ్ చిరంజీవిలా బాస్ కనిపించారు. ముఖ్యంగా ఆయన ఇందులో పండించిన కామెడీ మాత్రం జై చిరంజీవ, అందరివాడు లాంటి సినిమాల్ని మరోసారి గుర్తుచేస్తాయి. రీఎంట్రీ తర్వాత చిరంజీవికి ఇది సాలిడ్ సినిమా అని బల్లగుద్ది చెప్పొచ్చు. ఇక డ్యాన్స్ అంటే బాస్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. హుక్ స్టెప్ పాటలో చిరు వేసిన స్టెప్పులకి ఫ్యాన్స్ విజిల్స్ వేయడం పక్కా. అలానే ఎమోషనల్ సీన్లలో కూడా చిరు చాలా రోజుల తర్వాత తన మార్క్ చూపించారు. పిల్లల్ని కలుసుకోవాడానికి వెళ్లినప్పుడు.. 'మా నాన్న అంటే మీలా ఉండాలి' అని కన్నకూతురు అన్నప్పుడు చిరు కళ్లలో నుంచి కారే కన్నీటిబొట్లు కనిపించకుండా పలికించిన భావోద్వేగాలు ఆయన నటనకు మరోసారి అద్దంపట్టాయి. ఫాదర్ సెంటిమెంట్ సీన్లు ఫ్యామిలీ ఆడియన్స్‌కి బలంగా ఎక్కేస్తాయి.ఇక చిరుకి జోడీగా శశిరేఖ పాత్రలో నయనతార చూడటానికి చాలా అందంగా కనిపించారు. ఆమె ఈ సినిమాలో కనిపించినంత స్టైలిష్‌గా ఈ మధ్య కాలంలో అయితే ఏ మూవీలోనూ కనిపించలేదు. చీర కట్టినా, సూట్ వేసినా, మోడ్రన్ లుక్‌లో మెరిసినా ప్రతి చోటా నయన్ కూడా ఒకప్పటి గ్లామర్ క్వీన్‌లా మెరిశారు. తన పాత్రని అలా అలా ఈజ్‌తో ఈజీగా చేసుకుపోయారు. చిరు-నయన్ మధ్య కెమిస్ట్రీ కూడా చాలా బాగా కుదిరిందిఫస్టాఫ్ అంతా చిరు కామెడీ టైమింగ్, యాక్షన్ ఎపిసోడ్స్, పిల్లలతో ఎమోషనల్ సీన్లతో అలా అలా సాగిపోయింది. కానీ సెకండాఫ్‌లో వెంకీ రాకతో థియేటర్లు దద్దరిల్లాయి. వెంకీ గౌడ పాత్రలో వెంకీ కనిపించిన తీరు, పండించిన కామెడీ.. ముఖ్యంగా మెగాస్టార్-వెంకటేష్ కాంబోలో పడిన ప్రతి సీన్ థియేటర్లో గట్టిగానే పేలింది. అందులోనూ ఒకరి హిట్ సాంగ్‌కి మరొకరు పోటాపోటీగా స్టెప్పులు వేసిన సీన్ అయితే ఫ్యాన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు.సినిమా మొత్తంలో వెంకటేష్ అనుకున్న దానికంటే ఎక్కువసేపే కనిపించారు. అలానే క్లైమాక్స్‌లో కూడా జైలర్ టెంప్లెట్‌ని అనిల్ రావిపూడి ఫాలో అయినట్లు అనిపించింది. మొత్తానికి అయితే కథ, కథనం సంగతి పక్కన పెడితే అనిల్ రావిపూడి మరోసారి తన ఫ్యామిలీ ఆడియన్స్‌కి తృప్తిగా తన స్టయిల్లో ఒక పండగ బొమ్మ అయితే దింపేశారు. ఇది అయితే పక్కా. చిరు సిగ్గుపడటం, మొహమాటపడటం, పంచులేయడం, తన మీద తానే జోకులేసుకోవడం ఇలా సీను ఏదైనా చూసిన ప్రతిసారి మెగాస్టార్‌ని ఇలా చూసి ఎన్నాళ్లయిందిరా అని ఆడియన్స్‌కి అనిపిస్తుంది. ఆ క్రెడిట్ మాత్రం ఖచ్చితంగా అనిల్ రావిపూడికే దక్కుతుంది.అనీల్ రావిపూడి సినిమాలను ఇష్టపడేవాళ్లు రావిపూడి వినోదం అనుకుంటారు.. నచ్చని వాళ్ల రొట్టపూడి రోత కొట్టుడు అనుకుంటారు. ఇలాంటి వాటిని ఆయన పట్టించుకోరు.. వచ్చిందే తీస్తా.. నచ్చిందే చేస్తా.. బట్ ఎంటర్ టైన్మెంట్ మాత్రం పక్కా అనిపించే అనీల్ రావిపూడి.. ఈ పండక్కి మాత్రం చిరు, వెంకీతో కలిసి సంక్రాంతి విందు భోజనం అందించారు. ఆరగించినోళ్లకి ఆరగించినంత.. మెగా అభిమానులకు మాత్రం నిజమైన పండగే. అబ్బబ్బే!! కథేం లేదు.. ఇదేం రొట్టపూడి వారి రోతకొట్టుడు అనుకునేవాళ్లకి భేషుగ్గా అవకాశం అవకాశం కల్పించారు. ఫైనల్‌గా సినిమా అంటే ఆడియన్స్‌కి కావాల్సిన వినోదం అందాలి.. థియేటర్స్ హౌస్ ఫుల్ కావాలి.. నిర్మాతలకు డబ్బులు రావాలి.. రికార్డులు బద్దలు కావాలి.. ఇదే అనీల్ రావిపూడి సక్సెస్ మంత్ర కాబట్టి.. 'మనం శంకరవరప్రసాద్ గారు'తో రిపీట్ కాబోతోంది.ఒక్క మాటలో చెప్పాలంటే.. 'రావిపూడి వారి సహకారంతో చిరంజీవి, వెంకటేష్ గార్లచే సంక్రాంతి విందు భోజనం అదిరింది. అన్నట్టుగానే ప్రసాద్ గారు పండగకి వచ్చారు.. హిట్టు కొట్టారు.

## తొలిరోజే మన శకర వరప్రసాద్ గారు...జోరు


పండగకు వస్తున్నారు.. అంటూ టాలీవుడ్‌లో పండగ తీసుకొచ్చారు మన శంకరవరప్రసాద్ గారు. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకువచ్చి హిట్‌టాక్‌తో అలరిస్తోంది. చాలా రోజుల తర్వాత వింటేజ్ చిరును చూశామంటూ అభిమానులు సంబర పడుతున్నారు. దీంతో ప్రీమియర్స్ పూర్తికాగానే మూవీ టీమ్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంది. చిరంజీవితో పాటు అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుస్మిత కొణిదెల కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ పెద్ద పండగకు భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. దీంతో టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా చిరు ఈ సినిమాతో మరో ఘనత సాధించారు. ప్రీమియర్స్‌లోనే వన్ మిలియన్ డాలర్లరు వసూలు చేసిన చిరు రెండో చిత్రంగా ఇది నిలిచింది. మరోవైపు ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ బుక్‌మై షోలో 24 గంటల్లో 2లక్షల 86వేల టికెట్స్ అమ్ముడైనట్లు పేర్కొంది.

## నిఖిల్ స్వయంభుపై పెరుగుతున్న అంచనాలు




విడుదలకు సిద్ధంగా ఉన్న పాన్ ఇండియా చిత్రాలో 'స్వయంభు' ఒకటి. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా,సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఠాగూర్ మధు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫిబ్రవరి 13, 2026న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అయితే తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతుంది.పిరియాడికల్ మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇంటర్వల్ సీక్వెన్స్ హైలైట్ కాబోతోందట. ఈ సీన్‌లో నిఖిల్ ఇతర ప్రధాన పాత్రల మధ్య వచ్చే యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్ గా, రా గా ఉంటాయని సమాచారం. ముఖ్యంగా ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నిఖిల్ గెటప్, యుద్ధ సన్నివేశాల సెటప్ ప్రేక్షకులను థ్రిల్ కి గురిచేస్తాయని ఇన్సైడ్ టాక్. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సీన్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయట. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఈ లేటెస్ట్ యాక్షన్ అప్‌డేట్ నిఖిల్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.

## 'పరాశక్తి'పై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం



'పరాశక్తి'పై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని విజయ్ అభిమానులపై నటుడు, నిర్మాత దేవ్ రామ్‌నాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు బుక్ మై షోలో నెగెటివ్ రివ్యూలు ఇస్తున్నారని సినిమాను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదన్నారు. నెగెటివ్ రివ్యూలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను ఎక్స్‌లో షేర్ చేసిన ఆయన కొందరు విజయ్ ఫ్యాన్స్‌ను ఉద్దేశిస్తూ పోస్ట్ పెట్టారు. థియేటర్‌ల వద్ద ఉద్దేశపూర్వకంగా 'పరాశక్తి'కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. మీ సినిమా (జననాయగన్)కు పోటీగా మేం విడుదల చేసినందుకే ఇలా చేస్తున్నారా?. ఈ కారణంగా మా సినిమాను దెబ్బతీసే హక్కు మీకు లేదు. మేం ముందుగా విడుదల తేదీని ప్రకటించాం. మేం మీ సినిమాను అడ్డుకోవడానికి ప్రయత్నించలేదు కదా.. మరెందుకు ఇలా చేస్తున్నారు. 'జననాయగన్'కు వచ్చినట్లే మాకు కూడా సెన్సార్ సమస్యలు వచ్చాయి. విడుదలకు 18 గంటల ముందు వరకు మేం కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం. సీబీఎఫ్‌సీ కార్యాలయానికి ఎన్నోసార్లు వెళ్లాం. నెగెటివ్ రివ్యూలు, పాత వీడియోలు ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేయాలని చూడడం, థియేటర్‌లో రాజకీయ నినాదాలు చేయడం. బుక్ మై షోలో రేటింగ్ తగ్గించడం.. ఇలాంటి పనులు చేసే వారికి పోటీ అని చెప్పే హక్కు లేదు. గతేడాది విడుదలైన ఓ పెద్ద సినిమాకు కూడా ఇలానే చేశారు. ఇది ఇండస్ట్రీకి మంచిది కాదు. పరాశక్తి చాలా గొప్ప సినిమా' అని తన ఎక్స్ పోస్ట్‌లో దేవ్ రామ్‌నాథ్ రాసుకొచ్చారు.

## శోభితా ధూళిపాళ్ల.... చీకటిలో !

శోభితా ధూళిపాళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'చీకటిలో'. అమెజాన్ ప్రైమ్ వేదికగా జనవరి 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. న్యూస్ ఛానల్‌లో యాంకర్ జాబ్ మానేసి సొంతంగా ఛానల్ పెట్టి స్నేహితుల హత్యల వెనక ఉన్న కారణాన్ని కనిపెట్టే సంధ్య పాత్రలో శోభిత కనిపించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో ట్యాగ్ చేసినందుకే హత్య చేశాడా.. అంటూ ఆసక్తికరమైన ప్రశ్నతో ముగించిన ఈ ట్రైలర్‌ను మీరూ చూసేయండి.




## సుప్రీంను ఆశ్రయించిన జననాయగన్

'జన నాయగన్'కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'జన నాయగన్' టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## తెలుగుతెరపై సంక్రాంతి సందడి

### రాజాసాబ్‌తో మొదలైన వసూళ్ల జోరు

సంక్రాంతి పండగకు వచ్చే ప్రతి సినిమానీ ప్రేక్షకులు ఆదరిస్తారనే ఓ భరోసా పరిశ్రమలో కనిపిస్తుంటుంది. అందుకే పండగే లక్ష్యంగా పలు సినిమాలు తెరకెక్కుతూ ప్రేక్షకుల ముందుకొస్తుంటాయి. ఈసారి పండగకు ప్రేక్షకుల ముందుకొస్తున్న తెలుగు సినిమాలు... ఐదు. వాటిలో అగ్ర కథానాయకుల సినిమాలున్నాయి, యువ తారల సినిమాలూ ఉన్నాయి. వీటన్నిటి థియేట్రికల్ వ్యాపార లావాదేవీల విలువ రూ.600 కోట్లు పైమాటే అనేది పరిశ్రమ వర్గాల లెక్క. ఇదివరకు ఏ సీజన్‌లోనూ ఇంత భారీ స్థాయిలో లావాదేవీలు జరగలేదు. ఈ సినీ సంక్రాంతి ఎంత తిరిగి రాబట్టుకుంటుందో కానీ... ప్రేక్షకుల్లో ఉత్సాహం మాత్రం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి కథానాయకుడిగా నటించిన 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చాయి. తెలంగాణలో ముందస్తు ప్రదర్శనలు లేకపోయినా, తొలి ఆట తర్వాత మిశ్రమ స్పందన వచ్చినా 'ది రాజాసాబ్' తొలి రోజు వసూళ్లు అదిరి పోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభాస్ మేనియాకి తగ్గట్టుగానే తొలి రోజూ రూ.112 కోట్లు వసూళు వచ్చాయని నిర్మాత తెలిపారు. రెండో రోజూ స్థిరమైన వసూళ్లతో సినిమా థియేటర్లని కళకళలాడించింది. సినిమాకి మిశ్రమ స్పందన లభించిన తర్వాత చిత్రబృందం వెంటనే స్పందించి, కొన్ని కొత్త సన్నివేశాల్ని జోడిస్తూ అనవసరమైన సన్నివేశాల్ని తొలగించి సినిమాకి వేగం పెరిగేలా చేసింది. అమెరికా మార్కెట్‌లో ఈ సినిమా ఇప్పటికే 2 మిలియన్ డాలర్ల మార్క్‌ని అధిగమించింది. ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రదర్శనల తోనే విడుదలైన చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాకీ అదిరిపోయే ప్రారంభం దక్కింది. అమెరికాలో ప్రీమియర్ షోలతోనే ఈ సినిమా మిలియన్ డాలర్ మార్క్‌కి చేరువైపోయింది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ కలిసి నటించిన సినిమా కావడం, విజయాలకి కేరాఫ్‌గా నిలుస్తున్న అనిల్ రావిపూడి దర్శకత్వం వహించడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటైన ప్రారంభ వసూళ్లతోనే ఈ సినిమా ప్రదర్శితమవుతోంది. ఈసారి విడుదలవుతున్న ప్రతి సినిమా కూడా వినోదానికి గ్యారెంటీ అన్నట్టుగా ఊరించాయి. అన్ని సినిమాలూ కుటుంబ వినోదంతో రూపొందిన సినిమాలు కావడమే అందుకు కారణం.13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు', అదే రోజున శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' చిత్రాలు విడుదలవుతున్నాయి. వీటి ప్రచార చిత్రాలు వినోదంతో ఊరిస్తున్నాయి. మిగతా సినిమాలతో పోలిస్తే, ఈ మూడు సినిమాలు పరిమిత వ్యయంతో రూపొందినవే. అయితే పండుగ సందర్భంగా ఇంటిల్లిపాదినీ అలరించే వినోదంతో వచ్చిన చిన్న సినిమాలూ గతంలో ఘన విజయాల్ని అందుకున్నాయి. అందుకే చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి పండగ సినిమాపైనా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి.






# రాజ్యసభ సీటు రేసు చర్చ



**విజయవాడ, జనవరి 12, ( వెలుతురు)**

కూటమిలో రాజ్యసభ సీటు రేసు చర్చకు దారితీస్తోంది. మరో నాలుగు నెలల్లో ఏపీలో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. ఆ నాలుగు సీట్ల కోసం అటు టీడీపీ, ఇటు జనసేన, మరోవైపు బీజేపీలో ఎవరి ఎక్స్‌పెక్టేషన్స్ వాళ్లకు ఉన్నాయ్. టీడీపీలో అయితే పైరవీల పర్వం నెక్స్ట్ లెవల్‌లో నడుస్తోందట. ఈ ఏడాది మే-జూన్ మధ్య జరిగే రాజ్యసభ సభ్యుల ఎన్నికలపై అప్పుడే లాబీయింగ్ జోరుందుకుందట. ఖాళీ అయ్యే నాలుగు సీట్లను టీడీపీ, కూటమి పార్టీలే గెలుచుకునే అవకాశం ఉంది.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని పదవీ కాలం 2026 జూన్ 21తో పూర్తి కానుంది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన సానా సతీష్ పదవీకాలం కూడా జూన్‌లోనే ముగుస్తుంది. వీళ్ల స్థానంలో నలుగురు నేతలు ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నిక కానున్నారు.అయితే మూడు పార్టీలు..నాలుగు సీట్లను ఎలా పంచుకుంటాయనేదే ఆసక్తికరంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సార్లు రాజ్యసభకు ఉప ఎన్నికలు జరిగాయి. తొలుత మూడు స్థానాలకు, ఆ తర్వాత ఒక స్థానానికి ఎన్నిక జరిగితే టీడీపీ, బీజేపీ చెరో రెండు సీట్లు తీసుకున్నాయి. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేనకు ఇప్పటివరకు రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితుల్లో త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ ఎన్నికల్లో జనసేనకు ఓ సీటు కేటాయిస్తారని అంటున్నారు. జనసేనకు కేటాయించే రాజ్యసభ సీటులో లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి పేరు కూడా పరిశీలనలో ఉందని..తన అన్నయ్యను పెద్దలకు సభకు పంపితే ఎలా ఉంటుందనేదానిపై పార్టీ ముఖ్యనేతలతో పవన్ చర్చలు జరుపుతున్నట్లు ఇన్‌సైడ్ టాక్.నాలుగింట్లో ఒకటి జనసేనకు పోతే మిగిలేది మూడు సీట్లు. త్వరలో రిటైర్ అయ్యే నలుగురు రాజ్యసభ సభ్యుల్లో ఒకరైన రిలయన్స్ సంస్థలకు చెందిన పరిమళ్ నత్వానీని మళ్లీ రాజ్యసభకు పంపాలని బీజేపీ ఆలోచనగా చెబుతున్నారు. సేమ్‌టైమ్ బీజేపీ ఇంకో సీటును కూడా కోరే అవకాశం ఉందన్న గుసగుసలు మొదలయ్యాయి. అదే గనుక జరిగితే..బీజేపీకి రెండు సీట్లు ఇస్తే టీడీపీకి దక్కేది ఒక్కటే సీటు. ఆ సీటులో కూడా గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున ఎన్నికైన సానా సతీష్‌కే మళ్లీ రెన్యూవల్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. దీంతో టీడీపీకి కొత్తగా ఒక్క రాజ్యసభ సీటు కూడా వచ్చే అవకాశం లేదన్న చర్చ జరుగుతోంది. టీడీపీలో చాలా మంది సీనియర్లు, గత ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన లీడర్లు రాజ్యసభ రేసులో వెయిటింగ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండిపోయిన గల్లా జయదేవ్, పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, పిఠాపురం వర్మ, జవహర్‌తో పాటు సీనియర్ నేత వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్‌రావు, టీడీ జనార్ధన్, కనకమేడల రవీంద్రకుమార్, రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి..రాజ్యసభ బెర్తును ఆశిస్తున్న వారిలో ఉన్నారు.పెద్దల సభకు వెళ్లాలని ఆశపడుతున్న నేతలంతా టీడీపీకి, చంద్రబాబుకు సన్నిహితులు. పార్టీకి ఏదో విధంగా ఉపయోగపడిన వారే. కమ్మ, ఎస్సీ, బీసీ, రెడ్డి వర్గాల నుంచి ఆరేడుమంది రాజ్యసభ సీటు ఆశిస్తుండగా..తమకు దక్కే సీట్లపైనే టీడీపీ అధిష్టానం డైలమాలో ఉందట. ఎలాగైనా రెండు సీట్లు తీసుకుని ఒకటి సానా సతీష్‌కు రెన్యూవల్ చేయడంతో పాటు మరొక సీటు ఆశావహుల్లో ఎవరికో ఒకరికి ఇచ్చి మిగతా వారిని మండలి రేసులో పెట్టే ప్లాన్ చేస్తున్నారట చంద్రబాబు.

# భారతి సిమెంట్స్‌పై గురి

**ఒంగోలు, జనవరి 12, ( వెలుతురు)**




ఏదైనా చెబితే హేతుబద్ధత ఉండాలి. అబద్ధం చెప్పినా నమ్మినట్టు ఉండాలి. కానీ ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి తరచూ ఫెయిల్ అవుతున్నారు. ఇటీవల మీడియా ముందుకు వచ్చి మళ్లీ అమరావతి పై లేనిపోని మాటలు మాట్లాడారు. ఇప్పుడిప్పుడే జగన్ విషయాన్నీ మరిచిపోతున్న అమరావతి రైతులను మళ్లీ కెలికారు. నది గర్భంలో అమరావతిని కడుతున్నారు అంటూ నిందలేశారు. అయితే రెండో విడత భూసేకరణకు దిగుతున్న ప్రభుత్వంపై అమరావతి రైతులు అసంతృప్తితో ఉన్నారు. జగన్ ఆ మాటలు అనేసరికి వారంతా తమ అసంతృప్తి తగ్గించుకున్నారు. తమ శాశ్వత శత్రువు జగన్మోహన్ రెడ్డి అని బలంగా నమ్మడం ప్రారంభించారు. డామిట్ కథ అడ్డం తిరిగింది అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి ఎంట్రీ ఇచ్చారు. జగన్ మాటలను వక్రీకరించారని సంజాయిషీ ఇవ్వడం ప్రారంభించారు. అమరావతి తో వదల్లేదు జగన్. ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని కూడా వ్యాఖ్యానించారు. అందులో భారతి సిమెంట్స్ గురించి ప్రస్తావించారు ఇప్పుడు అందరూ ఆశ్చర్యపోతున్నారు.జగన్ అధికారంలో ఉన్నప్పుడు చాలా కంపెనీలు పెట్టుబడుల పేరుతో ఏపీలో ఆస్తులు ఆక్రమించుకుంటాయి. జగన్ అధికారంలో లేకపోతే వాటి దగ్గర పెట్టుబడులకు డబ్బులు ఉండవు. అయితే పారిపోయిన పరిశ్రమల జాబితాలో జగన్మోహన్ రెడ్డి భారతి సిమెంట్స్ ను చేర్చడం చాలామంది ఆశ్చర్యానికి కారణం అయింది. ప్రభుత్వం వేధిస్తున్నందున తమ సంస్థను కూడా తరలిస్తామని జగన్ చెబుతున్నారు. అయితే ప్రభుత్వం అక్రమంగా ఆయన కేటాయింపు చేసుకున్న భూముల లీజు విషయంలో నోటీసులు మాత్రమే ఇచ్చింది. దానిని వేధింపులుగా భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జగన్ అధికారంలో ఉన్నప్పుడే తన కుటుంబ సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా వేల కోట్ల రూపాయల విలువైన గనులను కట్టబెట్టారు. భారతి సిమెంట్స్ కు కేటాయించిన లీజుల్లో నిబంధనలను ఉల్లంఘించారని తేలడంతో.. కూటమి ప్రభుత్వం ఆ లీజులను రద్దు చేసేందుకు సిద్ధపడింది. దానిని పరిశ్రమలను తరిమివేయడం అంటారా?అసలు భారతి సిమెంట్స్ ఏర్పాటు అక్రమమని ఆరోపణలు ఉన్నాయి.. భారతి సిమెంట్స్ అసలు పేరు అది కాదు. రఘురాం సిమెంట్స్. 2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత.. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఆ కంపెనీని కొనుగోలు చేశారు. రఘురాం సిమెంట్స్ కంపెనీకి సున్నపురాయి లీజులు ఉన్నాయి. భారతి సిమెంట్స్ గా మారిన తర్వాత ఆ లీజులను ఆ కంపెనీ వాడుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో గనుల విషయంలో కేంద్రం స్పష్టమైన పాలసీని తీసుకొచ్చింది. ఓ కంపెనీ పేరుతో లీజులు తీసుకొని.. మరో కంపెనీ టేక్ ఓవర్ చేస్తే లీజులు చెల్లవు అని స్పష్టం చేసింది. 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వం రఘురాం సిమెంట్స్కు ఇచ్చిన ప్రాథమిక అనుమతిని కూడా రద్దు చేసింది.2019లో ఏపీలో అధికారం మారిన తర్వాత సీన్ చేంజ్ అయింది. కొన్ని రకాల న్యాయపరమైన అంశాలను తెరపైకి తెస్తూ లీజులను పునరుద్ధరించుకున్నారు. అయితే హైకోర్టు ఈ విషయంలో కొన్ని రకాల సూచనలు చేసిన పట్టించుకోలేదు. సరిగ్గా 2024 ఎన్నికలకు ముందు లీజులను పునరుద్ధరిస్తూ జీవోలు జారీచేశారు. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు వెళ్ళింది. విచారణ చేయాలని రాష్ట్రానికి కేంద్రం లేఖ రాసింది. దీంతో అసలు విషయం బయటపడింది. రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో పరిశ్రమలను తరిమేస్తున్నారన్న ప్రచారం మొదలుపెట్టారు జగన్.

## మటన్ కేజీ రూ.800..
## నాటు కోడి కేజీ ధర రూ.2,500..

**హైదరాబాద్, జనవరి 12, ( వెలుతురు)**




తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వేళ నాటుకోడి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. పండుగ రోజుల్లో నాటుకోడి మాంసం వండుకోవడం సంప్రదాయంగా వస్తుండటంతో వీటికి భారీ గిరాకీ ఏర్పడింది. ఏపీకి ఆనుకొని ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పాటు.. ఏపీలోని గోదావరి జిల్లాల్లో నాటుకోడి ధర రికార్డు స్థాయిలో రూ. 2 వేల నుండి రూ. 2,500 వరకు పలుకుతున్నాయి. మటన్ ధర రూ. 800 ఉండగా.. నాటుకోడి ధర దాన్ని మించిపోవడం గమనార్హం. ఉత్పత్తి తగ్గడం, పెంపకం చేసే రైతుల సంఖ్య పరిమితంగా ఉండటమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం.తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలవ్వకముందే నాటుకోడి మాంసానికి గిరాకీ అమాంతం పెరిగింది. పండుగ రోజుల్లో నాటుకోడి వండుకోవడం ఒక సంప్రదాయంగా వస్తున్నందున.. మార్కెట్‌లో వీటికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ ఏడాది ఉత్పత్తి తగ్గడం, పెంపకం చేసే రైతుల సంఖ్య పరిమితంగా ఉండటంతో నాటుకోడి ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరాయి.అందుతున్న సమాచారం ప్రకారం.. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతాల్లో.. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నాటుకోడి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. పందెం పుంజులు, మేలు రకం నాటుకోళ్ల ధర కేజీ రూ. 2,000 నుండి రూ. 2,500 వరకు పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో పందాలకు ఉపయోగించే కోళ్లకు ఇంకా ఎక్కువ ధర లభిస్తోంది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో పందెం కోళ్లను పెంచుతూ ఉంటారు. వీటి ధరలు రూ.లక్షల్లో ఉండటం గమనార్హం.ఇక హైదరాబాద్ వంటి నగరాల్లోనూ కేజీ నాటుకోడి ధర రూ. 600 నుండి రూ. 1,000 వరకు విక్రయిస్తున్నారు. ఆశ్చర్య కరమైన విషయం ఏమిటంటే.. ప్రస్తుతం మటన్ ధర కేజీ రూ. 800 నుండి రూ. 900 ఉండగా.. నాటుకోడి ధర దానిని కూడా దాటేసింది. ప్రస్తుతం గ్రామాల్లో నాటుకోళ్లు దొరకడమే కష్టంగా మారింది. పండుగ అవసరాల కోసం ప్రజలు నెల రోజుల ముందే గ్రామాల్లో ఆరా తీసి వీటిని బుక్ చేసుకుంటున్నారు. పందెం పుంజుల కంటే రుచి పరంగా పిట్టలకే ఎక్కువ గిరాకీ ఉంటోంది. అందుకే చాలా చోట్ల కోడి పిట్టల కొనుగోలుకు వినియోగదారులు పోటీ పడుతున్నారు. నాటుకోడి ధరలు చుక్కలు చూపిస్తున్నప్పటికీ.. సాధారణ బ్రాయిలర్ చికెన్ ధరలు మాత్రం కొంతవరకు స్థిరంగా ఉన్నాయి.

ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, వరంగల్ వంటి నగరాల్లో స్కిన్‌లెస్ చికెన్ ధర కేజీ రూ. 300 నుండి రూ. 320 మధ్య కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో రూ. 260 నుండి రూ. 280 వరకు లభిస్తోంది. గతంలో ప్రతి ఇంట్లో నాటుకోళు పెంచేవారు.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కేవలం కొన్ని పౌల్ట్రీ ఫారాల్లో మాత్రమే నాటుకోళ్లను పెంచడం వల్ల సరఫరాలో తీవ్ర కొరత ఏర్పడింది. పండుగ రోజున బ్రాయిలర్ చికెన్ కంటే నాటుకోడి తినడానికే జనం ఆసక్తి చూపడం వల్ల ముమ్ముందు ఈ ధరలు మరికొంత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

# యూపీలో ఎస్ఐఆర్ టెన్షన్

**న్యూఢిల్లీ, జనవరి 12, ( వెలుతురు)**




ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సంఘం జనవరి 6న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత ముసాయిదాను విడుదల చేసింది. ఈ ప్రక్రియలో దాదాపు 3 కోట్ల ఓటర్లను తొలగించారు. గతంలో154.4 మిలియన్ల ఉండగా.. ముసాయిదా జాబితాలో సుమారు 125.5 మిలియన్ల ఓటర్ల పేర్లు ఉన్నాయి, 2.9 కోట్ల పేర్లను తొలగించినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా మొత్తం ఓట్లలో దాదాపు 18.7 శాతం తొలగించగా.. తమిళనాడు (15%), గుజరాత్ (14.5%) కంటే అధికం. ఈ తొలగింపులకు మరణం, శాశ్వత వలస, పలుచోట్ల నమోదు మూడు కారణాలు ఉన్నాయని తెలిపారు.ముసాయిదా తుది జాబితా కాదని ఈసీ స్పష్టం చేసింది. తమ పేర్లు లేని ఓటర్లు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఫిబ్రవరి 6 వరకు అవకాశం ఉంది. ప్రధాన పట్టణ కేంద్రాలలో అత్యధిక తొలగింపులు.. లక్నో అత్యధికంగా 30.05 శాతం ఓట్లను తొలగించారు. గతంలో 3.99 మిలియన్ల నమోదిత ఓటర్లు ఉండగా, ముసాయిదా జాబితాలో 2.79 మిలియన్లు ఉన్నారు,ఓటర్ల జాబితా ప్రత్యే?క సవరణ ద్వారా భారీ మొత్తంలో ఓటర్ల తొలగింపుపై ప్రతిపక్ష సమాజ్‌వాద్ పార్టీ, కాంగ్రెస్‌లతో పాటు అధికార బీజేపీ కూడా ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. యూపీ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ గందరగోళ వాతావరణాన్ని సృష్టించిందని ఆరోపించారు. దాదాపు 2.9 కోట్ల ఓటర్ల తొలగించడంపై ఖచ్చితంగా దర్యాప్తు జరగాలని, 11.3 మిలియన్ల ఫారాలు తిరిగి రాలేదని చెప్పడం ఒక లోతైన కుట్ర, దానిని దర్యాప్తు చేసి చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీజేపీ నాయకులు జాబితాలపై ఆందోళనలను వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో పార్టీ మద్దతుదారుల పేర్లు కనిపించకుండా పోయే అవకాశం ఉందని యోగి అన్నారు. ముఖ్యంగా పట్టణ కేంద్రాలలో భారీగా తొలగింపులు ఆందోళనకు గురిచేస్తోందని, నగరాలలో బీజేపీకి ఉన్న ఓటు బ్యాంకు బలహీనపడతుందని భయాలున్నాయని ఆ పార్టీ అన్నారు.ఈ ఆందోళన ముఖ్యంగా ఢిల్లీ, పరిసర నగరాల్లోని పట్టణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చినవారే ఉన్నారు. వీళ్లంతా తమ స్వస్థలాలలో ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడతారు.

సవరణ తర్వాత 1.77 లక్షల పోలింగ్ బూత్‌లు ఉన్నాయని సీనియర్ బీజేపీ నాయకుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ప్రతి బూత్‌కు 200 మంది ఓటర్లు చొప్పున 3.5 కోట్లకు పైగా నిజమైన ఓటర్లను నమోదు చేయించాలని పార్టీ నాయకులకు ఆదేశాలు వచ్చాయి. యువ ఓటర్ల వద్ద సరైన పత్రాలు లేకపోవడం లేదా ఓటర్ల జాబితాలోని లోపాల కారణంగా జాబితా నుంచి తొలగించినవారిని చేర్పించేందుకు ప్రయత్నిస్తున్నాం' అన్నారు. ప్రస్తుతం యూపీలో సుమారు 15.5 కోట్ల మంది అర్హత కలిగిన ఓటర్లు ఉంటారనే అంచనా ప్రకారం ఈ లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆ నాయకుడు తెలిపారు.ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులపై అభ్యంతరాలను జనవరి 6 నుంచి ఫిబ్రవరి 6 వరకు స్వీకరిస్తామని, తుది ఓటర్ల జాబితాను మార్చి 6న ప్రచురిస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com